
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



5

గుంటూరు జిల్లా వార్తలు

సోమవారం 16 సెప్టెంబరు 2024



● కోటప్పకొండ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు



ఈమని సమీపంలో ప్రమాదానికి గురైన వల్లభాపురం-గుంటూరు ఆర్టీసీ బస్సు

- రీజియన్‌లో సగానికిపైగా మరమ్మతుల్లోనే..
- గత ప్రభుత్వంలో బస్సుల నిర్వహణపై నిర్లక్ష్యం
- మార్గమధ్యలో తరచూ మొరాయిస్తున్న పలు బస్సులు
- 15 లక్షల కిమీ తిరిగిన 20 శాతం బస్సులు ఇంకా రోడ్లపైనే
- కమాన్ కట్ట విరగడంతో ఈమని వద్ద కాల్వలోకి దూసుకెళ్లిన బస్సు

డొక్కు బస్సులతో.. డేంజర్



గుంటూరు, సెప్టెంబరు 15: నిర్వహణ లేదు.. మరమ్మతులు మరిచారు.. స్క్రాబ్‌కు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సులు ఇంకా రోడ్లపైనే.. డొక్కు బస్సుల్లో ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. ఆదివారం కొల్లిపర మం డలం మున్నంగి నుంచి గుంటూరు వస్తున్న బస్సు కమాన్ కట్టలు విరిగిపోయి దుగ్గిరాల సమీపంలోని ఈమని వద్ద పొలాల్లోకి దూసుకెళ్ళిన సంఘటన ఆర్టీసీ బస్సుల తీరును తెలియజేస్తుంది. 30మంది ప్రయాణికులు ఉన్న బస్సు ప్రమాదానికి గురికావడంతో గుంటూరు డిపో అధికారు లను ఉలికిపాటుకు గురిచేసింది. గుంటూరు నుంచి వయా దుగ్గిరాల, ఈమని, వల్లభాపురం మున్నంగికి రాక పోకలు సాగించే బస్సు సాంకేతిక లోపంతో పొలా ల్లోకి దూసుకెళ్లడంతో ప్రయాణికులు భయాందోళనలకు లోన య్యారు. బస్సు కింది భాగంలో కమాన్‌కట్టకు ఉండే షాకిల్ పిన్ అరిగిపోవడంతో ఊడి బస్సు ఒక పక్కకు లాగిందని ప్రాథమిక విచారణలో తేలినట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్‌సలాం తెలిపారు. డొక్కు బస్సులతోనే ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుం టున్నాయి. ఆర్టీసీ ఉమ్మడి గుంటూరు జిల్లాలో 980కు పైగా బస్సులు ఉంటే వాటిలో సగంపైన డొక్కువే. నిర్వహణా లోపం, సరైన మరమ్మతులు లేకపోవడంతో రీజియన్ పరిధిలో ఎక్కడో ఒక దగ్గర బస్సులు మొరా యిస్తుండటం పరిపాటిగా మారింది. కొన్ని ఆర్డినరీ బస్సుల్లో కనీసం కిటికీలకు అద్దాలు కూడా లేవంటే ఆశ్చర్యం కాదు. పైగా కిటికీలు, డోర్‌లు, రేకుల శబ్ధాలతో తలనొప్పి, ఒళ్ళునొప్పులతో అస్వస్థతకు గురవ్వాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. పంక్చర్లు పడితే టైరు మార్చాలన్నా టూల్స్ ఉండటం లేదని సిబ్బంది వాపోతున్నారు. దూరప్రాంత బస్సులకు మాత్రమే టూల్స్ అందుబాటులో ఉంచుతున్నారు. నిబంధనల మేరకు 12లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులను స్క్రాబ్ చేయాలి. అయితే ఈ నిబంధనలు గుం టూరు రీజియన్ పరిధిలోని ఏ డిపోలోనూ పాటిం చడం లేదు. రీజియన్‌లో 20శాతంపైన బస్సులు 15 లక్షల కిలోమీటర్లు తిరిగినవే ఉన్నాయన్న విమర్శ లున్నా యి. ఇటీవల తరచూ మెట్రోబస్సులు కూడా మరమ్మ తులకు గురవుతున్నా కనీసం వాటికి కావాల్సిన స్పేర్స్ అందించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని సమా చారం. దాదాపు 100 బస్సులను గతంలో స్క్రాబ్ చేసిన ట్లు చెబుతున్నారు. కానీ వాటి స్థానంలో ఒక్క కొత్త బస్సు వచ్చిన పరిస్థితి లేదు. గతంలో గుంటూరు నుంచి సచివాలయ సిబ్బందిని తీసుకెళుతున్న ఓ బస్సు మంద డం సమీపంలో అర్థాంతరంగా నిలిచిపోయింది. దాంతో చేసేది లేక సచివాలయ సిబ్బంది మరో బస్సు ఎక్కి విధులకు వెళ్లాల్సి వచ్చింది. ఉదయం సంఘటన జరిగితే సాయంత్రం వరకు ఆ బస్సును పట్టించుకున్న నాథుడే లేడు. ఇటీవల రీజియన్ పరిధిలో తరచూ రిపేర్లతో బస్సులు మార్గమధ్యలో నిలిచిపోతున్న సంఘట నలున్నా యి. ఈమని దుర్ఘటనతో గ్యారేజ్ సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్న విమర్శలున్నాయి. నిర్వహ ణలో షెడ్యూల్ 3లో కమాన్ కట్టలు, బ్రేక్ డ్రమ్ములు, టైర్లు, స్టీరింగ్ జాయింట్లు, విద్యుత్ వైరింగ్ రిపేర్లు వంటివి చేయాలి. అయితే వీటిగురించి పట్టించుకునే వారే లేకపోవడంతో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటు న్నాయన్న ఆరోపణలున్నాయి. ఈమని వద్ద బస్సు పొలం వైపునకు ఒరిగిపోయి ఘటనలో ఎవ్వరికీ ప్రమాదం జరగలేదని అయినా దీనిపై విచార ణ చేయిస్తామని గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్ సలాం తెలిపారు.

- సీనరేజి బిల్లు ఉంటేనే లారీ కదిలేది
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో మాఫియాకు చెక్
- ప్రభుత్వ నిర్ణయంపై కోటప్పకొండలో క్రషర్ల నిర్వాహకుల నిరసన
- లారీ కంకర రూ.2500 నుంచి రూ.3 వేల పెరుగుదల
- అమాంతం పెరిగిన ధరలతో నిర్మాణదారులపై ఆర్థిక భారం

మళ్లీ చెక్‌పోస్టులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం ప్రైవేట్ చెక్ పోస్టులు నిలిచిపోవడంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో మూడు నెలలుగా మట్టి మాఫియా బరి తెగించింది. అక్రమ మైనింగ్ పెద్దఎత్తున జరుగుతోంది. ఎటువంటి అనుమతులు లేకుండానే కొండలు, గుట్టలను కొల్లకొడుతున్నారు. దీనిని కట్టడి చేసేందుకు ప్రైవేటు చెక్‌పోస్టులను తిరిగి కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో అక్రమార్కుల గొంతులో వెలక్కాయపడింది. ఈ పరిస్థితుల్లో సీనరేజి వసూలు ప్రైవేటీకరణను కొనసా గించాలని కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని, చెక్‌పోస్టుల ఏర్పాటు ను నిరసిస్తూ వివిధ ప్రాంతాల్లో క్రషర్ల నిర్వహకులు కంకర సరఫరాను నిలిపివేశారు. కోటప్పకొండలో క్రషర్ల నిర్వహకులు సమ్మె చేపట్టారు. వీరు ప్రైవేట్ చెక్‌పోస్టులను వ్యతిరేకిస్తున్నారు. చెక్‌పోస్టుల నిర్వహణతో భవన నిర్మాణ మెటీరియల్ ధరలు అమాంతం పెరిగాయి. లారీ కంకర ధర రూ.2500 నుంచి రూ.3 వేలకు పెరిగింది. లారీ గ్రావెల్ ధర కూడా రూ.2 వేల వరకు పెరిగింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో మై నింగ్ లీజు టెండర్‌ను ఓ సం స్థ ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో సుమారు రూ.250 కోట్లకు దక్కించు కుంది. లీజు పొందిన సంస్థ ఉమ్మడి గుం టూరు జిల్లా అంత టా విస్తృతంగా సీ నరేజి తనిఖీ కేం ద్రాలను ఏర్పాటు చేసింది. ఎన్నికల ఫలితాల అనంత రం సీనరేజి వసూళ్ల ను ఆపేసింది. దీంతో ప్రభుత్వ భూముల్లో, చెరువుల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతు న్నాయి. మూడు నెలలుగా రూ పాయి కూడా చెల్లించకుండా అధి కార పార్టీ అండతో మట్టి అక్రమ వ్యాపారాన్ని సాగించారు. ఈ పరి స్థితుల్లో అక్టోబరు వరకు మైనింగ్ సీనరేజి టెండర్ కాల వ్యవధి ఉన్నట్లు అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ పరి స్థితుల్లో అక్రమార్కులకు చెక్ పెట్టడంతో పాటు తవ్వకాల ను కట్టడి చేసేందుకు మైనింగ్ శా ఖకు ప్రభుత్వం అనుమతించింది. దీంతో మైనింగ్ చేసినా సీనరేజి చెల్లించకుండా రవాణా చేసే పరిస్థితి లేకుండా మైనిం గ్‌శాఖ పాత విధా నాన్ని కొనసాగించింది. దీంతో మళ్లీ ఎక్కడి కక్కడ ప్రైవేట్ చెక్‌పోస్టుల నిర్వహణ అమ ల్లోకి వచ్చింది. పాత పద్ధతి లోనే కాంట్రాక్టర్ సీనరేజి వసూలు చేపట్టారు. దీంతో మూడు నెలలుగా యథేచ్ఛ గా మట్టి వ్యాపారం చేపట్టిన అధికారపార్టీకి చెందిన కొందరు అక్రమార్కులు కంగుతిన్నారు. తనిఖీ కేంద్రాల ఏర్పాటును జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రభుత్వానికి చెల్లించే సొమ్మును వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు. సీనరేజి తనిఖీ కేంద్రాలు ఏర్పాటుచేయ గానే మట్టి ధరలను పెంచేశారు. గతంలో లారీ మట్టి ధర రూ.6వేల వరకు ఉండేది. దీనిని రూ.8వేలకు పెంచినట్లు కొనుగోలు దారులు తెలిపారు. కంకర కొంత జీరోపైనే విక్రయించేవారు. కంకరకు కూడా సీనరేజి తప్పని సరి కావడంతో ట్రాక్టర్ కంకర ధరను రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచారు. గతంలో కోటప్పకొండ ప్రాంతంలో లారీ కంకర ధర రూ.8వేలు ఉండేది చెక్‌పోస్టుల నిర్వహణతో ఈ ధర రూ.3వేల వరకు పెరిగింది. ఈ భారం నిర్మాణ రంగంపై పడుతున్నది.

ప్రైవేటీకరణ కొనసాగింపు

ఇష్టం వచ్చినట్లు తవ్వుకుంటాం.. తరలిస్తాం.. అంటే వీలుకాదు. అనుమతులు అవసరం లేదు.. అధికారం మాదే అంటే ఇక కుదరదు. సీనరేజి బిల్లు ఉంటేనే లారీ కదులుతుంది.. లేదంటే కష్టమే. మైనింగ్ మాఫియాకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం రంగంలోకి దిగిం ది. సీనరేజి వసూలు బాధ్యతను మళ్లీ ప్రైవేటీకరించిం ది. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఎక్కడి కక్కడ మళ్లీ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసుకునేం దుకు మైనింగ్‌శాఖ అనుమతి ఇచ్చింది. సీనరేజి వసూలు ప్రైవేటుకు అప్పగించడంతో అక్రమార్కులు కంగు తిన్నారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టుల ఏర్పాటుతో అక్రమ మైనింగ్‌కు కట్టడి పడిం ది. మట్టి, గ్రావెల్, కంకర అక్ర మ తవ్వకాలు ఆగాయి. చెక్‌పోస్టుల కొనసా గింపును నిరసిస్తూ కంకర సరఫరాను క్రషర్ల నిర్వహా కులు నిలిపివేశారు. దీంతో కంకర, గ్రావెల్ ధరలకు రెక్కలు వచ్చాయి.


నెలకు రూ.20 కోట్ల ఆదాయం

ఉమ్మడి గుంటూరు జిల్లా లోని మైనింగ్‌కు సంబంధిం చిన సీనరేజిని పూర్తిగా ప్రైవేటీ కరించారు. దీనివల్ల అక్రమాలను కొంత మేర నిరోధించడంతో పాటు ప్రభుత్వానికి నెలకు దాదాపు రూ.20 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా. సిమెంట్ కంపెనీలకు సర ఫరా అయ్యే రాయికి, ఇసుకకు నూతన సీనరేజి విధానంలో మినహాయింపు ఇచ్చారు. సున్నపురాయి, మట్టి, కంకర, కంకర డస్ట్, రోబో ఇసుక, గ్రానైట్‌కు సంబంధించి సీనరేజిని వసూలు చేసుకునే హక్కును కాంట్రాక్టర్‌కు కల్పించా రు. ఒక్క దాచేపల్లి ప్రాంతంలోనే ఆరు తనిఖీ కేంద్రాలను సద రు సంస్థ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మైనింగ్ జరిగే ప్రాంతాల్లో తనిఖీ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఈ విధానాన్ని అడ్డుకునేందుకు అక్రమార్కులు అధికార పార్టీలోని కొందరు పెద్దలతో లాబీయింగ్ చేస్తున్నట్లు సమాచారం.

పొరుగు జిల్లాలో వసూలు లేదు..

పొరుగున ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సీనరేజి వసూలు ప్రైవేటీకరించలేదు. వైసీపీ ప్రభుత్వ హయంలో మాజీ ఎమ్మెల్యే బాలినేని ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సీనరేజ్ ప్రైవే టీకరించకుండా అడ్డుకున్నారు. దీని వల్ల ఆ జిల్లాలోని స్టోన్‌క్రషర్లు, గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో సీనరేజి ప్రై వేటీకరించడంతో పూర్తి స్థాయిలో వసూలు జరుగుతోంది. ఉదాహరణకు యేల్చూరు ప్రాంతంలోని స్టోన్‌క్రషర్ల నిర్వా హకులు కంకర సీనరేజ్ లేకుండా విక్రయిస్తున్నారు. ఇక్కడి నిర్మాణదారులు అక్కడ కంకర కొనుగోలు చేసి చెక్ పోస్టు లు లేని రహదారుల గుండా తరలిస్తున్నారు. తక్కువ ధర కు లభిస్తుండటంతో అక్కడ కంకర కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని వ్యాపారులు నష్టపోతున్నారు. పొరుగు జిల్లా సరిహద్దులోని మార్టూరు, యేల్చూరు ప్రాంతాల్లో కంకర కొనుగోలు చేస్తే లారీకి రూ.3నుంచి రూ.4 వేల వరకు ధర తగ్గుతుందని కొను గోలుదారులు చెప్తున్నారు. ఈ విధానాన్ని ఉమ్మడి గుం టూరు జిల్లా వ్యాపారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

మరో 30.3 కి.మీ. రైల్వే ట్రాక్



రైల్వే లైను నమూనా చిత్రం

- నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో నిర్మాణం
- రూ.391.44 కోట్లు విడుదల చేసిన రైల్వే శాఖ
- రెండేళ్ల వ్యవధిలో పూర్తి చేయాలని లక్ష్యంగా టెండర్

గుంటూరు, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని నడికుడి - శ్రీకాళహస్తి కొత్త రైలుమార్గంలో మరో సెక్షన్ నిర్మిం చేందుకు మార్గం సుగమమైంది. ఇప్పటికే ఈ మార్గంలో న్యూ పిడుగురాళ్ల నుంచి గుండ్లకమ్మ వరకు పనులు పూర్తి అయిన విషయం తెలిసిందే. గుండ్లకమ్మ - కనిగిరి మధ్య వేగవంతంగా పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కనిగిరి నుంచి పామూరు వరకు 30.3 కిలోమీటర్ల పొడవునా మరో సెక్షన్ పూర్తికి రైల్వే సంకల్పించింది. ఇందుకోసం అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్ నుంచి కేటాయించింది. దీంతో జోనల్ అధికారులు టెండర్ ప్రక్రియ ప్రారంభించారు. డిసెంబరు మూడో వారంలో ఏజెన్సీ ఎంపికను ఖరారు చేసి ఆ తర్వాత ఒప్పందం చేసుకుని పనులు ప్రారంభించనుంది. అగ్రిమెంట్ అయిన 24 నెలల వ్యవధిలో ఈ సెక్షన్ పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించింది. పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం నిర్దేశించిన నడికుడి - శ్రీకాళహస్తి మార్గంలో వెంకటగిరి వరకు పరిధిని గుంటూరు రైల్వే డివిజన్‌లోకి తీసు కొచ్చింది. ఈ దృష్ట్యా సింహభాగం రైలుమార్గం గుంటూరు డివిజన్ పరిధి లోనే ఉంటుంది. కొంతభాగం గుంతకల్లు డివిజన్‌లో ఉంటుంది. కాగా 336 కిలోమీటర్ల పొడవునా నిర్మించాల్సిన ఈ రైలుమార్గం కోసం తొలుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పందం కూడా చేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం భూమిని సేకరించి ఇవ్వడంతో పాటు ప్రాజెక్టు ఖర్చులో 50 శాతం నిధులు ఇస్తామని చెప్పింది. అయితే రైలుమార్గం నిర్మాణం ప్రారంభమైన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నిధుల విషయంలో చేతులెత్తేసింది. మొదటి దశలోనే రూ.250 కోట్ల మేరకు బకాయి పడింది. ఆ తర్వాత కొంతకాలం రైల్వే శాఖ పనులు నిలిపేసింది. అప్పటికే కొత్త పిడుగురాళ్ల నుంచి గుండ్లకమ్మ వరకు పనులు పూర్తి అయ్యాయి. కాగా 2022లో దీనిపై కేంద్ర ప్రభుత్వం సమీక్ష జరిపి సొంత నిధులతోనే ఈ రైలుమార్గం నిర్మాణం పూర్తి చేయాలని సంకల్పిం చిం ది. తొలుత గుండ్లకమ్మ - కనిగిరి మధ్య 80 కిలోమీటర్ల దూరానికి రూ.431.57 కోట్లు మంజూరు చేసింది. వంతెనలు, యార్డులు నిర్మించాల్సి ఉన్నది. ప్రస్తుతం అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభు త్వాలు పరిపాలన సాగిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై సమీక్ష జరిపి తాజాగా రూ.391.44 కోట్లు మంజూరు చేసింది. దీంతో కనిగిరి - పామూరు సెక్షన్ పనులు వచ్చే ఏడాది ప్రారంభం కానున్నాయి. వరదలు, ప్రకృతి విపత్తుల స మయంలో విజ యవాడ - చెన్నై మార్గానికి ప్రత్యామ్నాయం కానుంది. చెన్నై, అటు కాట్పాడి మార్గంలో వచ్చే రైళ్లను రేణిగుంట వద్ద నుంచి ఈ మార్గం మీదగా మళ్లించి అటు సికింద్రాబాద్, ఇటు విజయవాడకు తీసుకెళ్లొచ్చు.



మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో ఆదివారం రైతుల నుంచి ల్యాండ్ పూలింగ్ పత్రాలను స్వీకరిస్తున్న మంత్రి నారాయణ

12లో..

డ్రెయిన్లను విస్తరించకుంటే ఇబ్బందే

- ఏటా ముంపునకు గురవుతున్న
- పొలాలు.. నష్టపోతున్న రైతులు



మురుగు పారని డ్రెయిన్

గుంటూరు, సెప్టెంబరు 15(ఆంధ్రజ్యోతి): ఎ ప్పుడో దశాబ్దాల క్రితం అప్పటి వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటుచేసిన డ్రెయిన్ల సామర్థ్యం ప్రస్తుతం సరిపోవడం లేదు. రెండు వారాల క్రితం కురిసిన భారీవర్షానికి వాటి సామర్థ్యానికి మించి ప్రవహించాయి. జిల్లావ్యాప్తంగా పంట లు నీట మునగడానికి ఈ డ్రెయిన్లే ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో డ్రెయిన్ల రీ డిజైన్ చేయాల్సిన అవసరం ఏర్పడింది. కృష్ణా పశ్చిమడెల్టాలో ఉన్న 12 డ్రెయిన్ల ను సాధ్యమైనంత త్వరగా రీడిజైన్ చేసి డిశ్చార్జి కెపాసిటీని పెంచకపోతే రాబో యే రోజుల్లో పంటలకు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు రీడిజైన్ ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పం పాల్సిన అవసరం ఏర్పడింది. మురుగునీరు, వరదనీటిని సముద్రంలోకి ప్రవ హింప చేసేందుకు కొల్లిమెర్ల, మేకల, చేబ్రోలు సైడ్, జల్ల, నక్క, కొండ అప్పర్ ఆర్మ్, లోయర్‌ఆర్మ్, గుంటూరు నల్లా, రేపల్లె, తుంగభద్ర, కొండవీటి, పాలవాగు లున్నాయి. వీటిల్లో కొల్లిమెర్ల డ్రెయిన్ డిశ్చార్జి కెపాసిటీ 6330 క్యూసెక్కులు కాగా ఇటీవల కురిసిన భారీవర్షానికి 7,596 క్యూసెక్కుల వరదనీరు రావడంతో ఓవర్‌ఫ్లో అయింది. మేకలవాగు డ్రెయిన్ 1100 క్యూసెక్కులకు పూర్తిస్థాయిలో ప్రవహించింది. చేబ్రోలు సైడ్‌డ్రెయిన్ 1479 క్యూసెక్కుల సామర్థ్యం కాగా 1775 క్యూసెక్కులు, జల్లవాగు నెం.1 డ్రెయిన్ 2380 క్యూసెక్కులకు 3094, నక్కవాగు అప్పర్ ఆర్మ్ 3810 క్యూసెక్కులకు 4954, కొండవాగు అప్పర్ ఆర్మ్ ఏఎం చానల్ పైన 2430 క్యూసెక్కులకు 3038 క్యూసెక్కులు, కొండ వాగు అప్పర్ ఆర్మ్ ఏఎం చానల్ దిగువన 2664కి గాను 3410 క్యూసెక్కులు ప్రవహించి ఓవర్‌ఫ్లో అయ్యాయి. ఇదేరీతిన కొండవా గు లోయర్ ఆర్మ్ ఏఎం చానల్ దిగువన 1116కి 1418 క్యూసెక్కులు, గుంటూరు నల్లా మేజర్ డ్రెయిన్ 5364.35కి 9,357 క్యూ సెక్కులు, రేపల్లె మెయిన్ డ్రెయిన్ 2313కి 3245క్యూసెక్కులు, తుంగభద్ర డ్రెయిన్ 11701 క్యూసెక్కుల సామర్థ్యం కాగా 15643 క్యూసెక్కుల వరద ప్రవహించింది. డ్రెయిన్ల ఓవర్‌ఫ్లో కారణంగా గట్లు తెగిపోయి పొలాలు వారం పైగా నీట మునిగాయి. ముఖ్యంగా వరి, పత్తి పంటలకు తీవ్రనష్టాన్ని కలిగించా యి. దాదాపుగా 40వేల హెక్టార్లలో ఈ రెండు రకాల పంటలు ఖరీఫ్‌లో 100 శాతం నష్టం జరిగింది. ఈ నేపథ్యంలో డ్రెయిన్ల రీడిజైన్ ఆవశ్యకత ఏర్పడింది. ఈ డ్రెయిన్లన్నీ ఎప్పుడో బ్రిటీష్ కాలంలో కృష్ణాడెల్టా ఏర్పాటు జరిగినప్పుడు డిజైన్ చేసినవి. ఒకే రోజున 27 సెంటీమీటర్ల రికార్డుస్థాయి వర్షపాతం నమోదు కావడాన్ని పరిగణలోకి తీసుకుని రాబోయేరోజుల్లో ఇంకా వర్షపాతం పెరిగే అవకాశాన్ని కూడా అంచనావేసి ఈ డ్రెయిన్ల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఏర్పడింది.

నాగార్జున కొండపై పర్యాటకుల సందడి



నాగార్జున కొండను సందర్శించేందుకు వెళ్తున్న పర్యాటకులు

మాచర్ల రూరల్, సెప్టెంబరు 15: ఆదివారం సెలవు కావడంతో ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండను పర్యాటకులు భారీగా సందర్శించారు. మండలంలోని విజయపురిసౌత్ లాంచీ స్టేషన్ నుంచి నాగార్జున కొండకు వివిధ లాంచీలలో వెళ్లిన పర్యాటకులు కొండపై గల మ్యూజియంలోని బుద్ధుని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టి కుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహా స్థూపం, బోధి వృక్షంను సందర్శించారు. అనంతరం పచ్చని కొండల మధ్య ఉన్న అనుపు, యాంఫి థియేటర్, అశ్వమేధ యజ్ఞశాల, శ్రీరంగనాథస్వామి దేవాలయంను వీక్షించారు. అలాగే 60 అడుగుల ఎత్తు నుంచి జాలువారుతున్న ఎత్తిపోతల జలపాతం అందాలను తిలకించారు. పర్యాటకులు భారీగా రావడంతో లాంచీల ద్వారా రూ. 61,750 ఆదాయం సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

ముగిసిన విద్యా భారతి క్షేత్రస్థాయి క్రీడా పోటీలు



విజేతలను అభినందిస్తున్న ధనప్రకాశ్, విద్యా భారతి ప్రతినిధులు

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 15: విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర ఆధ్వర్యంలో మంగళగిరి మండలం నూతక్కి గ్రామంలోని విజ్ఞాన విహార పాఠశాలలో రెండు రోజులపాటు జరిగిన క్రీడా పోటీలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. ముగింపు ఉత్సవానికి మోడల్ డెయిరీ వ్యవస్థాపకులు పిన్నమనేని ధనప్రకాశ్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా భారతి విద్యాలయాల్లో క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి భారతదేశం తరఫున ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రెండు రోజుల క్షేత్రస్థాయి పోటీల్లో విద్యా భారతి కర్ణాటక ఛాంపియన్‌గా నిలువగా, విద్యా భారతి ఏపీ ద్వితీయ, శ్రీసరస్వతీ విద్యా పీఠం (తెలంగాణ) తృతీయ స్థానాల్లో నిలిచాయి. కార్యక్రమంలో విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి, ఖేల్ కూద్ సంయోజక్ కేఆర్‌కే సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కన్నా భాస్కర్, సీబీఆర్ ప్రసాద్, విజ్ఞాన విహార వైస్ ప్రెసిడెంట్ వెలగపూడి రామకృష్ణ, క్షేత్ర సహ కార్యదర్శి వి.వినోద్‌కుమార్, ప్రిన్సిపాల్ వి.సురేశ్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీరామమూర్తి, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎద్దుల బండలాగుడు జాతీయ స్థాయి పోటీలు

ప్రత్తిపాడు, సెప్టెంబరు 15: నందమూరి తారక రామారావు మెమోరియల్, నూతలపాటి పరమేశ్వరరావు మెమోరియల్ ఎద్దుల బండలాగుడు జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరామప్రసాద్ తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ, తెలుగు యువత ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభం అయ్యే ఈ పోటీలు సీనియర్స్, జూనియర్స్, సబ్ జూనియర్స్, కేటగిరి విభాగము, ఆరు పళ్ల లోపు, నాలుగు పళ్ల లోపు, 2 పళ్ల లోపు, పాల పళ్ల విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అన్ని విభాగాల్లో మొదటి 8 జతలకు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఈ పోటీలను ప్రారంభిస్తారని అన్నారు.

ఆకాశహర్మ్యాలకు 30 మీటర్ల దూరం తప్పనిసరి

- 2015లో రైల్వే బోర్డు సర్క్యులర్
- దీనిని పాటించకుండా వైసీపీ నేత అపార్టుమెంట్ల నిర్మాణం
- ఎమ్మెల్యే నరేంద్ర వ్యాఖ్యలు రైల్వేలో చర్చనీయాంశం

గుంటూరు, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): నగరం నడిబొడ్డున స్వామి థియేటర్ సమీపంలో వైసీపీ నేత అంబటి మురళీకృష్ణ గత కొన్నేళ్లుగా నిర్మిస్తున్న గ్రీన్ గ్రేస్ ఆకాశహర్మ్యాల విషయంలో రైల్వే జారీ చేసిన ఎన్‌వోసీ (నిరభ్యంతర పత్రం)ని ఉల్లంఘించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ శనివారం ఈ అంశాన్ని బహిర్గతం చేయడంతో రైల్వేలో చర్చనీయాంశంగా మారింది. దీనికి సంబంధించి రైల్వే శాఖ ఏ నిబంధనలు విధించి ఎన్‌వోసీ జారీ చేసిందనే దానిపై అధికారులు శోధిస్తున్నారు. ఎన్‌వోసీ డివిజన్ స్థాయిలోనే ఇచ్చారా.. జోన్ నుంచి వచ్చిందా అనే వివరాలు కూడా సేకరిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో రెండు రైలు మార్గాలు మాత్రమే ఉన్నాయి. అయితే రాబోయే రోజుల్లో నల్లపాడు నుంచి కృష్ణాకెనాల్ జంక్షన్ వరకు 3, 4 రైలు మార్గాల నిర్మాణాలను రైల్వే మంజూరు చేసింది. దీని దృష్ట్యా రైల్వేహద్దు నుంచి వైసీపీ నేత నిర్మిస్తున్న ఆకాశహర్మ్యాలు ఎంత దూరంలో ఉన్నాయనే దానిని అధికారులు సర్వే చేసి హెడ్‌క్వార్టర్స్‌కు రిపోర్టు చేసే అవకాశం ఉంది.

2015 కొత్త సర్క్యులర్ ప్రకారం..

రైల్వే స్థలానికి సమీపంలో ఎలాంటి కట్టడం నిర్మిస్తున్నా అందుకు ఆ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం తప్పనిసరిగా తీసుకోవాలి. 2015కు ముందు వరకు 1995లో రైల్వేబోర్డు జారీ చేసిన సర్క్యులర్ ఆధారంగా జోన్ చీఫ్ ఇంజినీరు ఈ ఎన్‌వోసీని జారీ చేసేవారు. అప్పట్లో స్థానిక సంస్థలు అనుమతించిన బిల్డింగ్ ప్లాన్ ఎత్తులో కనీసం 50 శాతం రైల్వేసరిహద్దు నుంచి స్థలం విడిచిపెట్టి నిర్మించుకోవాలి. ఉదాహరణకు బిల్డింగ్ ఎత్తు 100 అడుగులు అయితే రైల్వే స్థలం నుంచి 50 అడుగుల స్థలం వదలాలి. అయితే 2015లో రైల్వేబోర్డు కొత్త సర్క్యులర్‌ని తీసుకొచ్చింది. కనీసం 30 మీటర్లు(98.4252 అడుగుల) దూరం స్థలాన్ని విడిచి పెట్టి భవనాలను నిర్మించుకోవచ్చు. అయితే ఇందుకు కూడా చీఫ్ ఇంజనీర్ నుంచి ఎన్‌వోసీ తీసుకోవాలి.

తనిఖీకి అధికారులు సన్నద్ధం

వైసీపీ నేత తొలుత రెండు సెల్లార్లు, ఐదు అంతస్తుల వరకే ప్లాన్ తీసుకొన్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర పత్రాలను బహిర్గతం చేశారు. 1995 సర్క్యులర్ ప్రకారం రైల్వే నుంచి ఎన్‌వోసీ తీసుకొన్నట్లు స్పష్టం అవుతుంది. అయితే 2015 జూన్‌లో కొత్త సర్క్యులర్ అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం అయితే ప్రస్తుతం క్షేత్రస్థాయిలో అంత స్థలం విడిచి పెట్టలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యే నరేంద్ర తాజా ఆరోపణల నేపథ్యంలో రైల్వే అధికారులు తనిఖీకి సన్నద్ధమౌతున్నారు. దీనిపై హెడ్‌క్వార్టర్స్ చీఫ్ ఇంజనీర్‌కు నివేదించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

అంబటి సోదరుల అవినీతిపై విచారణ జరపాలి



సమావేశంలో మాట్లాడుతున్న కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆయన సోదరుడు మురళీకృష్ణ, అల్లుడు ఎండూరి రూపేశ్ అవినీతి, అరాచకాలపై ప్రభుత్వం వెంటనే ఏసీబీ విచారణకు ఆదేశించాలని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల పేరుతో తక్కువ ధరలకు భూమికొని, ఎక్కువ ధరకు ప్రభుత్వానికి అమ్మి సొమ్ము చేసుకున్న అవినీతి సామ్రాట్ అంబటి అని ఆరోపించారు. రేషన్ బియ్యం, పేకాట, కోడిపందేలు, లాటరీలు, చెరువుల్లో పూడిక తీయటం, జగనన్న ఇళ్ల నేలచదును చేయటం, విద్యుత్ సబ్ స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్లు పోస్టుల భర్తీలో, కోల్డ్‌స్టోరేజీలు కట్టుకున్నందుకు డబ్బులు తీసుకోవటం వంటి వాటిల్లో అంబటి సోదరుల అవినీతిని నిరూపించటానికి తాను సిద్ధంగా ఉన్నానని కనపర్తి సవాల్ చేశారు. అంబటి సోదరుల అవినీతికి బ్రోకర్లుగా కళ్లం విజయ భాస్కరరెడ్డి, రాయపాటి పురుషోత్తం, కుక్కట్ల శ్రీనివాసరావు వ్యవహరించారని, వీరిని విచారిస్తే అసలు వాస్తవాలు బయటకు వస్తాయని చెప్పారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో ల్యాండ్ కన్వర్షన్‌తోపాటు ఇతర అనుమతులు కావాలంటే ఎకరాకు రూ.5 లక్షలు, ప్లాటు అమ్ముకుంటే రూ.10 లక్షలు కప్పం కట్టాలని అన్నారు. 4 ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూమిని ఆక్రమించారని, 2019 వరకు నియోజకవర్గంలో సెంటు స్థలం లేని అంబటి వైసీపీ అధికారంలోకి రాగానే 20 ఎకరాలకుపైగా కొనుగోలు చేయటమే కాకుండా పక్కనున్న అసైన్డ్ భూమిని కూడా ఆక్రమించి ఫామ్ హౌస్ నిర్మించారని ఆరోపించారు. అంబటి అల్లుడు రూపేశ్ నకరికల్లు మండలంలోని ఎర్రమట్టి, ముగ్గురాయి, మైనింగ్ తదితర సహజ వనరులను దోచుకున్నాడని, వారి అవినీతిపై సొంత పార్టీ నేతలే హైకోర్టుని ఆశ్రయించారని తెలిపారు. మురళీకృష్ణ అక్రమంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవన నిర్మాణాల అవినీతిపై టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చేసిన సవాల్‌ను స్వీకరించే దమ్ము అంబటి సోదరులకు ఉందా అని ప్రశ్నించారు. అంబటి సోదరుల అవినీతిపై ప్రభుత్వానికి, ఏసీబీ చీఫ్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు కనపర్తి శ్రీనివాస్ తెలిపారు. కార్పొరేటర్ నూకవరపు బాలాజి, గోళ్ల ప్రభాకర్, యర్రగుంట్ల ఆనంద్ పాల్గొన్నారు.

గ్రీన్ గ్రేస్ అపార్టుమెంట్ నిర్మాణంలో నాణ్యత లోపాలు

- ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



గ్రీన్ గ్రేస్ అపార్టుమెంట్ సెల్లార్‌లో విరిగిపడ్డ మట్టి పెళ్లలు

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 15: గుంటూరు నగరంలో బజరంగ్ ప్రాంగణంలో జరుగుతున్న గ్రీన్ గ్రేస్ అపార్టుమెంట్ నిర్మాణంలో నాణ్యత లోపాలు ఉన్నాయని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. అపార్టుమెంట్ నిర్మాణం జరుగుతున్న ప్రాంగణంలో రిటైనింగ్ వాల్ నిర్మాణం సక్రమంగా జరగలేదన్నారు. అందుకే పక్కనున్న మట్టి పెళ్లలు విరిగి పడ్డాయని తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరెన్నో ఉన్నాయని పేర్కొన్నారు. అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ అధికారులు ఎలాంటి పర్యవేక్షణ చేయడం లేదని విమర్శించారు. బిల్డింగులు కూలడం, కూలిన శిథిలాల కింద కార్లు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. భవిష్యత్తులో మరికొన్ని ఆధారాలతో అక్కడ జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తెస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు..

యడ్లపాడు, సెప్టెంబరు 15: యడ్లపాడు మండలం తిమ్మాపురం పరిధిలో పదహారో నంబరు జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా నిడమర్రు గ్రామానికి చెందిన ఈబుచర్ల రవికిషోర్(22), వడల కృష్ణ(31) హాల్టింగ్ డ్రైవర్లుగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నిడమర్రు గ్రామానికే చెందిన మోహన్ రొయ్య పిల్లల శాంపిల్స్ కోసం శనివారం వీరిని నెల్లూరుకు పంపించాడు. కారులో నెల్లూరు వెళ్లిన ఇద్దరు రొయ్య పిల్లల శాంపిల్స్ తీసుకుని తిరుగు ప్రయాణమైయ్యారు. ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటలకు తిమ్మాపురం గ్రామ పరిధిలోని తిరుమల నూలు పరిశ్రమ సమీపంలోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న కారు కుడివైపు వెనుక టైరు పంక్చర్ అయింది. దీంతో కారును రోడ్డు పక్కన ఆపుకుని టైరు మార్చుకుంటుండగా గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి ఇద్దరినీ ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. ఈ సంఘటనలో రవికిషోర్ అక్కడికక్కడే మృతి చెందగా, కృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న హైవే పెట్రోలింగ్ పోలీసులు, నాదెండ్ల 108 వాహన సిబ్బంది గాయపడిన కృష్ణను అంబులెన్స్‌లో చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కృష్ణ ఆదివారం ఉదయం మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి పోలీసులు వివరాలు నమోదు చేసుకునారు. ఢీకొట్టి వెళ్లిన వాహనం వివరాల కోసం పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడు కృష్ణ బంధువు వీర్రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొట్టి..



మృతుడు నాగరాజు ఫైల్ ఫొటో

ఫిరంగిపురం, సెప్టెంబరు 15: ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి ఫిరంగిపురం - వేములూరిపాడు మధ్య గుంటూరు - కర్నూలు రహదారిపై జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని వేములూరిపాడు గ్రామానికి చెందిన నాగరాజు (25) రాత్రి తాజ్ హోటల్ వద్దకు బిర్యానీ కోసం వచ్చి రోడ్డుపై నడిచి వెళ్తుండగా విజయవాడ నుంచి కడప వెళ్తున్న బస్సు నాగరాజును ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొట్టి..

ప్రత్తిపాడు, సెప్టెంబరు 15: మండల పరిధిలోని తిక్కిరెడ్డిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మరణించిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. ప్రత్తిపాడుకు చెందిన నుదురుపాటి ప్రకాష్ (25) తన పల్సర్ బైక్‌పై గుంటూరు వెళ్తున్నాడు. గుంటూరు నుంచి చీరాల వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా వాహనం నడుపుతూ ఢీకొట్టాడు. బైక్‌పై ఉన్న ప్రకాష్‌కు బలమైన దెబ్బ తగలడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. మరో ద్విచక్ర వాహనంపై చీరాలకు చెందిన భార్యభర్తలు ఉన్నారు. వీరికి తీవ్ర గాయాలు కాగా గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు.

బాలికపై లైంగిక దాడి

పిట్టలవానిపాలెం, సెప్టెంబరు 15 : ఎనిమిదేళ్ల బాలికపై యువకుడు అత్యాచారం చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని ఓ గ్రామంలో డొక్కా రమేష్ ఓ బాలికను నీతో పని ఉందని మాయమాటలు చెప్పి డాబామీదకు తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఆ బాలిక ఏడ్చుకుంటూ డాబా పైనుంచి కిందకి రాగా నిందితుడు రమేష్ తల్లి గమనించింది. బాలికకు రక్తస్రావం అవుతుండటంతో నీళ్లతో శుభ్రం చేసింది. ఇంటికి వెళ్లిన బాలిక జరిగిన విషయాన్ని తన తల్లికి చెప్పింది. సంఘటనపై బాలిక తల్లి వారి బంధువులతో కలిసి చందోలు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందోలు ఎస్సై ఆర్.స్వామి శ్రీనివాస్ తెలిపారు.

దేశానికి అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ రెండు కళ్లు



అమృతలూరులో జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు, ఎంపీ కృష్ణప్రసాద్

అమృతలూరు, సెప్టెంబరు 15: దేశానికి, దళిత జాతికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ రెండు కళ్లు లాంటి వారని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఉత్తర ఎస్సీ కాలనీ పార్కులో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సుకుమార్ అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ఆ మహనీయులు చేసిన త్యాగాలు, ఆశయాల వల్ల మనం ఈ స్థానంలో ఉన్నామని అన్నారు. వారు వేసిన బాటలో నడవడం వలన మన జీవితాలు బాగున్నాయని, మనం కూడా ఆ బాటలోనే నడిస్తే మన పిల్లల జీవితాలు కూడా బాగుంటాయన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రూపకల్పన చేస్తే, సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా ఉన్న జగ్జీవన్‌రామ్ రాజ్యాంగం అమలుకు కృషి చేశారని కొనియాడారు. రాజ్యాంగ రక్షకుడిగా నిలబడ్డ వ్యక్తి జగ్జీవన్‌రామ్ అన్నారు. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కుల వివక్ష అధికంగా ఉన్న నాటి రోజుల్లో ఎదురేగి పోరాడిన వ్యక్తి జగ్జీవన్‌రామ్ అన్నారు. వ్యవసాయ రంగంను కొత్త పుంతలు తొక్కించారని కొనియాడారు. నూతన విత్తన వంగడాల సృష్టికి రూపకల్పన చేసిన వ్యక్తి జగ్జీవన్‌రామ్ అన్నారు. బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్య వచ్చేలా చేసినది జగ్జీవన్‌రామ్ అని తెలిపారు. గ్రేస్ ఫౌండేషన్ అధ్యక్షుడు కైతేపల్లి షాలెంరాజు, కొత్తపల్లి రవీంద్రబాబు, శరణుగిరి, గొట్టిపాటి భాను గంగాధర్, సర్పంచి దేవరకొండ రాము, మట్లపూడి జయపాల్, ఏటుకూరి విజయమాదిగ, ఆనంద్‌మాదిగ, జిల్లా అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు పఠాన్ రాజేష్, పాస్టర్ విశ్వనాథం, అమర్తలూరి ప్రభాకరరావు, సీహెచ్ బాబు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

నలుగురు డీఎస్పీలకు పోస్టింగ్స్

గుంటూరు, సెప్టెంబరు 15: జిల్లాలో నలుగురు డీఎస్పీలకు పోస్టింగ్స్ ఇస్తూ డీజీపీ ద్వారకాతిరుమలరావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీగా డీఎస్పీలకు పోస్టింగ్స్ లభించాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పలువురు డీఎస్పీలను బదిలీ చేశారు. తాజాగా ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా 47 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ అందులో జిల్లాలో నలుగురికి పోస్టింగ్స్ ఇచ్చారు. ఈస్ట్ డీఎస్పీగా గుంతకల్లు డీఎస్ఆర్‌పీలో విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ అజీజ్‌ను నియమించారు. గతంలో ఆయన ఉమ్మడి గుంటూరు జిల్లాలో సీఐగా పలు పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహించారు. ట్రాఫిక్ డీఎస్పీగా వెయిటింగ్‌లో ఉన్న ఎం.రమేష్‌ను నియమించారు. సత్తెనపల్లి డీఎస్పీగా డీజీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మేదరమెట్ల హనుమంతరావును నియమించారు. హనుమంతరావు గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎస్సైగా, సీఐగా విధులు నిర్వహించారు. గుంటూరు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు డీఎస్పీగా పనిచేస్తున్న బి.సీతారామయ్యను నియమించారు. సీతారామయ్య గతంలో గుంటూరు జిల్లాలో ఎస్ఐగా. సీఐగా, డీఎస్పీగా విధులు నిర్వహించారు. గత ఎన్నికలకు ముందు ఆయన్ను కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు డీఎస్పీగా నియమించారు. సత్తెనపల్లి డీఎస్పీగా పని చేస్తున్న జి.గురునాథ బాబును డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలో తుళ్లూరు, గురజాల, సౌత్ సబ్ డివిజన్‌లకు డీఎస్పీలను నియమించాల్సి ఉంది.

ప్రకాశం బ్యారేజి దిగువకు 59,550 క్యూసెక్కులు



తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 15: ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టు ప్రధాన వాగుల నుంచి 69,650 క్యూసెక్కుల వరద నీరు ఆదివారం ప్రకాశం బ్యారేజి వద్దకు చేరినట్లు నీటిపారుదల శాఖ జేఈ దినేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 11.8 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా 30 గేట్లను 2 అడుగుల మేర, 20 గేట్లను 1 అడుగు మేర ఎత్తి దిగువకు 59,550 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు, పశ్చిమ డెల్టా కాలువలకు 10,130 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్టు జేఈ తెలిపారు.

పులిచింతలకు..

అచ్చంపేట, సెప్టెంబరు 15: పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 42.16 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 56,253 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. ప్రాజెక్టు వద్ద 50,986 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది. వీటిలో 16 వేల క్యూసెక్కుల నీరు పవర్ జనరేషన్ ద్వారా దిగువకు విడుదల అవుతున్నాయి.

4 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

మాచర్ల రూరల్, సెప్టెంబరు 15: నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ 4 క్రస్ట్‌గేట్ల ద్వారా ఆదివారం అధికారులు నీటిని విడుదల చేశారు. 4 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 32,400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. కాగా నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం 590.00 అడుగులు ఉంది. ఇది 312.04 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10,160 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 4679 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,313 క్యూసెక్కులు, 4 క్రస్ట్ గేట్ల ద్వారా 32,400 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సీ ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 78,952 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 78,952 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

నేటి ఎస్పీ గ్రీవెన్స్ రద్దు

గుంటూరు, సెప్టెంబరు 15: ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 16న సోమవారం "మిలాద్ ఉన్ నబీ" పండగ సందర్భంగా తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దూరప్రాంతాల నుంచి ఫిర్యాదులు ఇవ్వడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి రాదలచిన ప్రజలు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా సూచించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.35
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	128, 138,148
చికెన్ విత్ స్కిన్	240.00
చికెన్ స్కిన్ లెస్	250.00

వర్షాలకు దెబ్బతిన్న కూరగాయల పంటలు

- ఆందోళన చెందుతున్న రైతులు
- పంటలను రక్షించుకునేందుకు మందుల పిచికారి



కొల్లిపరలో డ్రోన్‌తో కందలో మందుల పిచికారి

కొల్లిపర, సెప్టెంబరు 15: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మెట్ట భూముల్లోని పంటలు వెలవెలపోతున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పుతోపాటు వర్షాల కారణంగా మెట్ట భూముల్లో వేసిన వాణిజ్య పంటలు దెబ్బతింటున్నాయి. పసుపు, కంద, అరటి పంటల్లో తేమ ఎక్కువగా ఉండటంతో ఆకుపచ్చగా ఉండాల్సిన ఆకులు తెల్లగా మారుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కూరగాయల పంటలైన వంగ, మిర్చి, బెండ, దొండ, దోస, బీర తోటలకు తెగుళ్లు వ్యాపించాయి. దీంతో రైతులు వాటిని రక్షించుకోవడానికి మందులను వివిధ రకాలుగా పిచికారి చేస్తున్నారు. కొన్నిచోట్ల డ్రోన్ సహాయంతో మందులను పిచికారి చేస్తున్నారు. కొంతమంది ఉద్యానవన శాఖాధికారుల సూచనలు, సలహాల మేరకు ఎరువులను చల్లుతున్నారు. వాణిజ్య పంటలకు తెగుళ్లు వ్యాపించడంతో అదనంగా ఖర్చులు అవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. కూరగాయలకు మార్కెట్‌లో మంచి ధరలు ఉండటంతో డెల్టా ప్రాంతమైనా కొల్లిపర మండలంలో దావులూరుపాలెం, హనుమాన్‌పాలెం, అన్నవరం, అన్నవరంగౌడపాలెం, తూములూరు, మున్నంగి, వల్లభాపురం, పిడపర్రు, కొల్లిపర తదితర గ్రామాల్లోని రైతులు తక్కువ కాలంలో చేతికి వచ్చే వివిధ రకాల కూరగాయల పంటలను మెట్ట భూముల్లో సాగు చేశారు. పైర్లు బాగా కాపు, పిందె, పూత దశలో ఉన్న సమయంలో వర్షాలు పడటంతో రైతులు లక్షలాది రూపాయల ఆదాయాన్ని కోల్పోయారు. వర్షాల కారణంగా పూత రాలిపోవడంతోపాటు తెగుళ్ల సోకి పురుగు ఆశించింది. పైర్లలో నీరు నిలిచి పోవడంతో కాయలు కుళ్లిపోయాయి. దోస, సొర, బీర పైర్లు వేసిన కాయలు వర్షపు నీటిలో, బురదలో నిల్వ ఉండటంతో పంటలు దెబ్బతిని రైతులు ఆవేదన చెందుతున్నారు. బెండ, వంగతోటల్లో వర్షానికి నీరు నిలిచి తెగుళ్ల ఆశించటంతోపాటు పూత రాలిపోయినట్లు రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం కూరగాయలకు ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఎకరానికి ఖర్చులు పోనూ రూ.90 వేల నుంచి లక్ష రూపాయల వరకు వచ్చే ఆదాయాన్ని కోల్పోయినట్లు రైతులు చెబుతున్నారు.



మిరప తోటకు మందులను పిచికారి చేస్తున్న రైతు

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



గల్లా మాధవిని సన్మానిస్తున్న రజక ఉద్యోగ సంఘ నేతలు

ప్రభుత్వోద్యోగుల ఆత్మబంధువు చంద్రబాబు: ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, సెప్టెంబరు 15(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వోద్యోగుల ఆత్మబంధువు చంద్ర బాబు అని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులకు ఇవ్వని ప్రోత్సాహకాన్ని కూటమి ప్రభుత్వం ఇస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి కొని యాడారు. ఆదివారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర రజక ఉద్యోగుల సంఘం ఆత్మీయ సమా వేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తర్వాత నవ్యాంధ్ర రాజధానిగా అమరావతిని ప్రకటించిన అప్పటి సీఎం చంద్రబాబు హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లిన సచివాలయ ఉద్యోగుల కోసం అనేక సదు పాయాలు కల్పిం చారని గుర్తుచేశారు. సచివాలయ, శాఖాధి ^పతుల కార్యా లయాల ఉద్యోగులు వారాం తంలో హైదరాబాద్ వెళ్లి వచ్చేందుకు వీలుగా వారానికి 5 రోజుల పని విధానాన్ని కల్పించిన విషయాన్ని,హెచ్ఆర్ఏను 16 శాతం నుంచి 24 శాతానికి నాడు పెంచిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా మాధవిని సంఘం నేతలు సన్మా నించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎం.రామారావు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసర సరుకులు

గుంటూరు, సెప్టెంబరు 15(ఆంధ్రజ్యోతి):విజయవాడ వరద బాధితుల సహా యార్థం 'అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్, వెంకటేశ్వర స్వామి గుడి వాకర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర సరుకుల వాహనాలకు ఎమ్మెల్యే మాధవి జెండా ఊపి ప్రారంభించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని మహర్షి దయానందనగర్, సంపత్ నగర్, శ్రీనివాసరావు పేట, నాయి బ్రాహ్మణ కాలనీ, కల్యాణి నగర్, సాకేతపురం, నల్లచెరువు బ్రాడిపేట, విద్యా నగర్, జేకేసీ కాలేజీ ఓల్డ్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలను ఎమ్మెల్యే మాధవి సందర్శించి ప్రత్యే పూజలు చేశారు. అనంతరం నందివెలుగు కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యా లయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. స్థానిక కంకరగుంట గేటు వద్దనున్న స్కైలైన్ అపార్ట్‌మెంట్స్‌లో గణనాధుడి మహోత్సవాలు ముగిశాయి. ఎమ్మెల్యే మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్న సంతర్పణ కార్యక్రమం ప్రారంభించారు. వేలం పాటలో లడ్డూను రూ. 23,100కు మహేంద్ర టీవీఎస్ సంస్థ జనరల్ మేనేజర్ జి.రాజశేఖరశర్మ దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బి. శ్రీనివాసరావు, బొల్లా సురేష్, జీ.శేషగిరిరావు, డీ.సత్యనారాయణ, బద్రీనాథ్, కృష్ణారెడ్డి, ఎన్.శ్రీనివాసరావు, కె. మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.



వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే నసీర్‌కు వినతిపత్రం అందిస్తున్న మహిళలు

మహిళల కోసం త్వరలోనే వాకింగ్ ట్రాక్: ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, సెప్టెంబరు 15(ఆంధ్రజ్యోతి): త్వరలోనే మహిళలకోసం వాకింగ్ ట్రాక్‌ను రూపొందిస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని వినాయక మండపాలలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ క్రమంలో డొంక రోడ్డు శ్రీ హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద స్థానిక మహిళలు తాము వాకింగ్, వ్యాయామం చేసుకునేందుకు వల్లూరి వారి తోటలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వర లోనే వాకింగ్ ట్రాక్, అందులోనే యోగా, జిమ్ కూడా ఉండేలా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మహిళాభివృద్ధి, సంరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

రైలుపేటలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

గుంటూరు(విద్య), సెప్టెంబరు 15: స్థానిక రైలుపేట నడింపల్లి వారి వీధి ఎంఎస్ యూత్ ఆధ్వర్యంలో 8వ గణేష్ మహోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్, 6వ డివిజన్ కార్పొరేటర్ పీ. సమత చంద్రశేఖర్, మండల సుబ్రహ్మణ్యం, కోటేశ్వరరావు,శ్రీనివాస్ దంపతులు, జే.పార్థసారథి, డీ.శ్రీనివాస్, పీ.ప్రసాద్, సీహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. .

● ఫ్యాన్సీ, స్టేషనరీ, జనరల్ మర్చంట్స్ సేవలు అభినందనీయం

వ్యాపారాలలో తమకు సహకరిస్తున్న గుమస్తాల పిల్లలు బాగా చదువుకుని ఉన్నత విద్యావంతులు కావాలనే సంకల్పంతో వారికి ఉపకార వేతనాలు, పుస్తకాలు ఇవ్వడంతో పాటు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్న ఫ్యాన్సీ, స్టేషనరీ జనరల్ మర్చంట్ అసో సియేషన్ సామాజిక సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటగ్రౌండ్ గుంటూరు పట్టణ ఫాన్సీ, స్టేషనరి, జనరల్ మర్చంట్ అసో సియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఐదు వందల మంది విద్యార్థులకు ఉచితంగా పుస కాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జుజ్జూరు శేష ప్రభాకరరావు, ప్రధాన కార్యదర్శి రంగా వెంకట రామకృష్ణ, కోశాధికారి అచ్యుత నిరంజన్ పాల్గొన్నారు.



నారాయణమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న డేగల ప్రభాకర్

ప్రత్తిపాటి పుల్లారావుకు డేగల ప్రభాకర్ పరామర్శ

గుంటూరు, సెప్టెంబరు 15(ఆంధ్రజ్యోతి): చిలక లూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తల్లి నారా యణమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఆదివారం పరామర్శించారు. నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. కార్య క్రమంలో బి.శివరామ్, ఎం. బాబురావు, ఆర్. సదాశివరావు పాల్గొన్నారు.



సాహితీవేత్తలను సత్కరిస్తున్న రంగారావు, శ్రీమన్నారాయణ తదితరులు

అద్రి లాంటిది ఆరుద్ర సాహిత్యం

● అమరావతీ సాహితీ మిత్రుల సమావేశంలో డాక్టర్ ముప్పాళ్ళ

గుంటూరు, సెప్టెంబరు 15: అద్రి లాంటిది ఆరుద్ర సాహిత్యం అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ముప్పాళ్ళ వెంకట శివ ప్రసాదరావు అన్నారు. స్థానిక బ్రాడీపేట లోని సర్వీసు హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో ఆదివారం అమరావతి సాహితీ మిత్రులు సాహిత్య సభ నిర్వహించారు. ఆరుద్ర సాహిత్యంపై వెంకటశివ ప్రసాదరావు మాట్లా డుతూ కవిత్వం, డిటెక్టివ్ నవలలు, నాటికలు, పరిశోధనలు, చద రంగం, ఇంద్రజాలం మొదలైన అంశాల్లో ఆరుద్రకు ప్రవేశం ఉందన్నారు. త్వమేవా హం, సినీవాలి, సమగ్ర ఆంధ్ర సాహిత్యచరిత్ర, 'కొండ గాలి తిరిగింది' సినిమా పాటల సంపుటి అందరూ చదివి తీరాలని అన్నారు. 'ఈ మాసం కవి'గా ఆళ్ల నాగేశ్వరరావు (తెనాలి) పాల్గొని కవితలు వినిపించారు. పింగళి భాగ్యలక్ష్మి నిర్వహించిన కవి సమ్మేళనంలో పలువురు కవులు పాల్గొన్నారు. ఈ మాసం కవి' నాగేశ్వరరావును, 'నిక్కచ్చి కవిత' పోటీ విజేత విష్ణుమొలకల భీమేశ్వర ప్రసాద్‌ను సంస్థ పక్షాన డాక్టర్ రావి రంగా రావు, డాక్టర్ టి. శివకుమార్, డాక్టర్ ముప్పాళ్ళ, శాంతా ట్యుటోరియల్ కళాశాల శ్రీమన్నా రాయణలు ఘనంగా సత్కరించారు.

ప్రైవేట్ ట్యాంకర్లకు తాగునీటి సరఫరా నిలిపివేయాలి

● జీఎంసీ కమిషనర్ పి. శ్రీనివాసులు ఆదేశాలు

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 15 : గుంటూరు నగరపాలక సంస్థ రిజర్వాయర్ల నుండి ప్రైవేట్ ట్యాంకర్లకు త్రాగునీటి సరఫరా నిలుపు దల చేయాలని, త్వరలో ఆయా ట్యాంకర్లకు నీటిని అందించే అంశంపై నిర్ణయిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజి నీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ఆదివారం కమిషనర్ గుజ్జన గుండ్ల, పెద్ద పలకలూరు రోడ్ లోని జిఎంసి రిజర్వాయర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి, నగర ప్రజలందరికీ సమగ్రంగా నీటిని అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, అప్పటి వరకు ప్రైవేట్ ట్యాంకర్లకు త్రాగునీటిని సరఫరా నిలుపుదల చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో త్రాగునీటి సరఫరా పై సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని, కొన్ని ప్రాంతాలకు అరకొరగా, మరి కొన్ని ప్రాంతాలకు అధికంగా నీటి సరఫరా జరుగుతుందన్నారు. అలాగే నగరపాలక సంస్థ రిజర్వాయర్ ల నుండి కూడా ప్రైవేట్ ట్యాంకర్లకు నీటి సరఫరా నిలుపుదల చేస్తున్నామని, త్వరలో వాటికి నీటిని అందించేందుకు ప్రత్యేక ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారు. రిజర్వాయర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రిజర్వాయర్ శుభ్రం చేసిన తేదీని బోర్డ్ మీద రాయాలన్నారు. రిజర్వాయర్ పరిసరాల్లోకి ఇతరాలు రాకుండా చర్యలు తీసుకోవాలని, రిజర్వాయర్ నుండి త్రాగునీటిని ఎక్కడికైనా పంపాల్సి వస్తే ఆయా ట్యాంకర్ల వివరాలు, పంపాల్సిన ప్రాంతానికి చెందిన వారి కొంత మంది ఫోన్ నంబర్లు రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అనంతరం పెద్ద పలకలూరు, ఉద్యోగ నగర్ ప్రాంతాల్లో పర్యటించి ఆదివారం విధులకు హాజరు కాని ఎన్విరాన్మెంట్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ముందస్తు అనుమతి లేకుండా సెలవులు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో పెండింగ్ లో ఉన్న పారిశుధ్య పనులు 2 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఉద్యోగ నగర్ లో నూతనంగా మంజూరైన రిజర్వాయర్ ఫైల్ వివరాలను ఏఈని అడిగీ తెల్సుకొని, ఫైల్ పై సమగ్ర వివరాలతో తనకు వివరించాలన్నారు. స్థానిక ఉద్యోగ నగర్ లోని జిఎంసి రిజర్వ్ స్థలాలను పరిశీలించి, వాటి ప్రస్తుత స్థితి, అభివృద్ధి పై తగీన ప్రతిపాదనలతో రావాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ వి.శ్రీరామ్ ప్రసాద్, ఏఈ సూరిబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు భాస్కర్, డేవిడ్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



స్తంభాలగరువు రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న జీఎంసీ కమిషనర్

ఆక్రమణల తొలగింపు వేగవంతం

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 15 : నగరంలో డ్రెయిన్లపై ఆక్ర మణల తొలగింపు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, దశలవారీగా తొలగిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం స్థానిక కొత్తపేట ఓల్డ్ క్లబ్ రోడ్డులో డ్రెయిన్లపై ఆక్రమణల తొలగింపు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓల్డ్ క్లబ్ రోడ్డులోని కొన్ని ఆసు పత్రులు డ్రెయిన్లపై శ్లాబ్‌లు వేసి జనరేటర్లు, కార్ పార్కింగ్‌లకు వినియోగిస్తున్నారని అన్నారు. దీంతో, డ్రెయిన్‌లో సిల్ట్ తీయడానికి వీలు లేకుండా పోతోందని అన్నారు. డ్రెయిన్‌పై ఉన్న ప్రతి ఆక్రమణను తొలగించాల్సిందేనని మరోమారు స్పష్టం చేశారు. ఆక్రమణల తొలగింపు వ్యర్థాలను ఎప్పటికప్పుడు నగరం లోని జీఎంసీకి చెందిన లో లెవల్ స్థలాల్లో మెరక చేయడానికి తరలిం చాలని చెప్పారు. కార్పొరేటర్ పీ.సమత, తూర్పు ఎంహెచ్‌ఓ (ఇంచార్జి) రామా రావు, ఈఈ కోటేశ్వరరావు, ఎస్ఎస్ ఆయుబ్ ఖాన్, టిపిఎస్ రసూల్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాల కిట్లు

గుంటూరు(కార్పొరేషన్),సెప్టెంబరు15: విజయవాడ వరద బాధి తులకు నిత్యావసరాల కిట్స్ అందించిన గుంటూరు తెలుగు బాప్టిస్ట్ సం ఘం సభ్యులను నగరపాలక సంస్థ తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. ఆది వారం స్థానిక కన్నావారితోటలోని గుంటూరు తెలుగు బాప్టిస్ట్ సంఘం (మెయిన్ సర్వీస్) సభ్యులు అందజేసే 400 నిత్యావసర సరుకుల కిట్స్ వాహనానికి కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బియ్యం, కందిపప్పు, నూనె, వంటి 7 రకాల నిత్యావసర సరుకులతో కూడిన సుమారు 4 లక్షల విలువైన నాలుగు వం దల కిట్స్‌ను అందించడం అభినందనీయమన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. కార్య క్రమంలో సీనియర్ సంఘ కాపరి రెవరెండ్ ఎం. గాబ్రియేలు, అసోసియేట్ పాస్టర్ టి.ఈనక్ జార్జ్, వైస్ ఛైర్మన్ యం.ధర్మారావు, సెక్రటరీ సీహెచ్.రవివర్మ, జాయింట్ సెక్రటరీ ఆర్.సునీల్ బాబు, ట్రెజరర్ ఐ.సుధీర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు పీ.నానారావు, బీ.భూషణం, పీవీప్రసాదరావు, డి.పాల్ రాజ్ పాల్గొన్నారు.

గణేశుడి లడ్డూ పాటలో కొత్త రికార్డ్

● జేకేసీ కాలేజీ ఓల్డ్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో లడ్డూ వేలం

● రూ. 7.10 లక్షలకు ఉప్పుటూరి రామ్‌చౌదరి తండ్రి సొంతం

గుంటూరు, సెప్టెంబరు 15(ఆంధ్రజ్యోతి): గణేశుడి లడ్డూ పాటలో కొత్త రికార్డు నమోదయింది. గుంటూరులో జేకేసీ కాలేజీ ఓల్డ్ స్టూడెంట్స్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ వేలం పాట రికార్డు ధరకు అమ్ముడుపోయింది. జేకేసీ కళాశాల పూర్వ విద్యార్థులు ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణేశుడి ఉత్సవాల్లో ఈసారి లడ్డూ వేలం పాటను భక్తులు అంతకు మించిన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దీంతో లడ్డూ వేలం పాటలో సరికొత్త రికార్డు నమోదైంది. మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాట నిర్వహించగా ప్రతిష్టాత్మ కంగా సాగిన వేలం పోటీలో యూఎస్‌లో వున్న ఉప్పుటూరి రామ్ చౌదరి తరపున ఆయన తండ్రి ఉప్పుటూరి రాములు పాల్గొని స్వామివారి లడ్డూను రూ. 7 లక్షల 10 వేలు చెల్లించి సొంతం చేసుకున్నారు. జేకేసీ కాలేజీ ఓల్డ్ స్టూడెంట్స్ గణేశ మండపం వద్ద నగరంలోని ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు సందడి చేశారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. గుంటూరు తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్, గళ్లా మాధవి, భాష్యం రామకృష్ణ, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ సోదరుడు పెమ్మసాని రవి, బీసీ నేత కేశన శంకరరావు, మన్నెం మల్లి, నగరంలో వున్న కార్పొరేటర్లు అందరూ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అన్న సంతర్పణ కార్య క్రమాన్ని నిర్వహించారు.



మన్నవ మోహనకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

ఘనంగా మన్నవ మోహనకృష్ణ పుట్టినరోజు వేడుకలు

గుంటూరు, సెప్టెంబరు 15(ఆంధ్రజ్యోతి): టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేకులు కట్ చేసి, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు టీడీపీ నాయ కులు మాట్లాడుతూ మోహన కృష్ణ టీడీపీకి, ప్రజలకు చేసిన సేవలు అభి నందనీయమన్నారు. పార్టీ కష్ట కాలంలో వున్నపుడు పార్టీకి తన వంతుగా అండగా వున్న వ్యక్తి మోహనకృష్ణ అని, ఆయనకు సముచిత స్థానం కల్పిస్తే తాము సంతోషిస్తామని చెప్పారు. అనంతరం 36వ డివిజన్‌లో సీనియర్ టీడీపీ నాయ కులు నూలుపూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. 39వ డివిజన్‌లో తెలుగు యువత అధ్యక్షుడు షేక్ బాజీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 35వ డివిజన్‌లో టీడీపీ యువ నాయకులు షేక్ ఫారుఖ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర సరు కులు పంపిం చారు. టీడీపీ మైనారిటీ నాయకులు మస్తాన్ వలి ఆధ్వ ర్యంలో 21వ డివిజన్ మదర్సాలో అన్నదానం చేశారు. 22వ డివిజన్ సీని యర్ నాయ కుడు నైజాం బాబు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.



మాట్లాడుతున్న దయా రమాదేవి, పక్కన వై.నేతాజీ తదితరులు

30న ధర్నాను జయప్రదం చేయండి: సీఐటీయూ

గుంటూరు(తూర్పు),సెప్టెంబరు 15: పర్మినెంట్ యేతర కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యా లయం వద్ద జరిగే ధర్నాలో కాం ట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్య దర్శి దయా రమాదేవి పిలుపు నిచ్చారు.ఆదివారం సీఐటీయూ జిల్లా విస్తృత సమావేశం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దండా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. రమాదేవి మాట్లా డుతూ రాష్ట్రంలో లక్షలాది మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, రోజువారి వేతనం, అసైన్మెంట్ పేర్లతో ఉద్యోగస్తులకు కనీసవేతనాలు కూడా లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో పనిచేసే కార్మికుల స్థితిగతు లను అధ్యయనం చేసి, పోరాటాలకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బీ. లక్ష్మణ రావు, హుస్సేన్ వలి, రమేష్, వీ.దుర్గా రావు, ఏవీఎన్ కుమారి పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఆవోపా సభ్యులు

ఆవోపా ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ

గుంటూరు(విద్య),సెప్టెంబరు 15: స్థానిక అరండల్ పేటలోని ఆర్యవైశ్య అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఆవోపా) ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఆవోపా అధ్యక్షులు కేవీ బ్రహ్మం అధ్యక్షతన 108 మంది పేదలకు పెన్షన్లు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా బిల్డర్ మాజేటి ప్రసాద్, ఎం.రామలింగేశ్వరరావు, ఇంజనీర్లు పానకాలు, నారాయణరావు, శివరాం ప్రసాద్, మాజేటి ధీరజ్, ఆవోపా కార్యదర్శి రాధాకృష్ణయ్య ట్రెజరర్ ఎం.శ్రీనివాసరావు, ఎం.. సాయి రమేష్, వెంకట్రావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ వెంక టేశ్వర్లు, సీహెచ్ రమేష్ పాల్గొన్నారు.

రాజ్యాధికారమే రిపబ్లిక్ పార్టీ లక్ష్యం

గుంటూరు(విద్య),సెప్టెంబరు 15: రాజ్యాధికారం కోసం రిపబ్లిక్ పార్టీ కృషి చేస్తుందని రాష్ట్రఅధ్యక్షులు పీ.వరప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక అరండల్‌పేటలోని విశ్వబ్రాహ్మణ సమాజ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో కార్యవర్గం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

నడిచే తెలుగు భాండాగారం ఆచార్య బేతవోలు

● జాతీయ సాహితీ పురస్కార సభలో పలువురు వక్తలు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 15: పద్య నాటకం, శతకం, అనువాదం, ఆధ్యాత్మికం, అవధానం, వ్యాఖ్యానం, విమర్శ రంగాల్లో బేతో వోలు కృషి విస్తరించిందని, ఒక విధంగా నడిచే తెలుగు భాండాగారం.. ఆచార్య బేతవోలు రామబ్రహ్మం అని పలువురు సాహితీవేత్తలు కొని యాడారు. స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజస్వామి కళావేదికపై అజో-విభో కందాళం ఫౌండేషన్, సాహిత్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖ సాహితీవేత్త రామబ్రహ్మంకు కవి సామ్రాట్ విశ్వనాథ్ సత్యనారా యణ జాతీయ సాహితీ పురస్కార ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు ప్రముఖ నాటక రచయిత పిన్నమనేని మృత్యుం జయరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భాషా సమ్మాన్ పురస్కార గ్రహీత బేతవోలు రామబ్రహ్మం మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే భాషాభిమానం తెలుగువారికి ఎక్కువగా ఉందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఆ భాషలో వచ్చే పద్యాలు కూడా అర్థం చెప్పే పరిస్థితులు అక్కడ లేవని అన్నారు. నన్నయ్య, గుర్రం జాషువా పద్యాల అర్థం చెప్పే స్థాయిలో తెలుగుయువత ఉండటం అభినందనీయమన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు ఒక్కరికే గాకుండా నాటక,రచయిత,పద్య ,విమర్శతోపాటు 12 రంగాల్లో కూడా ఇవ్వాలని అకాడమీని కోరినట్లు చెప్పారు. అంతేగాక దేశభాషల నిఘంటువులను రూపొందించాలని కేం ద్రానికి సూచించినట్లు తెలిపారు. అనంతరం రామబ్రహ్మంను విశ్వనాథ సత్యనారాయణ సాహితీ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అజో-విభో కందాళం ఫౌండేషన్ ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ అద్దంకి శ్రీనివాస్, డాక్టర్ వీ.నాగరాజలక్ష్మి, సంస్కృతి వ్యవస్థాపకుడు సర్రాజు బాలచంద్రరావు, ప్రముఖ నాటక,సినీ రచయిత, నటుడు వైఎస్ కృష్ణేశ్వరరావు పాల్గొన్నారు.



ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు విశ్వనాథ సత్యనారాయణ పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

రామబ్రహ్మంకు ఆత్మీయ సత్కారం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 15: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలోని పద్మావతి కళావేదికపై ఆదివారం గుళ్లపల్లి సుబ్బారావు సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆచార్య బేతవోలు రామ బ్రహ్మంకు ఆత్మీయ సత్కార సభ జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ, మహర్షి బాద నారాయణ్ వ్యాస సమ్మాన్, ఆచార్య అద్దంకి శ్రీనివాస్, కొమాండూరు రంగనాధాచార్యులు, డాక్టర్ చిట్టినేని శివ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



పరుగు పందెంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా క్రీడా పోటీలు

● భారీ సంఖ్యలో హాజరైన ఉపాధ్యాయులు

గుంటూరు(విద్య),సెప్టెంబరు 15: ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పాఠ శాల రక్షణ మాత్రమే కాకుండా ఉపాధ్యాయుల్లో అంతర్గ తంగా ఉన్న సామ ర్థ్యాలను వెలికి తీసేందుకు యూటీఎఫ్ కృషి చేస్తుం దని రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంక టేశ్వర్లు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గుంటూరు జిల్లా ఆధ్వ ర్యంలో ఉపాధ్యాయులకు వివిధ ఆటల పోటీలను స్థానిక అరండల్‌పేటలోని పిచ్చు కలగుంట గ్రౌండ్, బీఆర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో 300 మందికి పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాటా డుతూ యూటీఎఫ్ స్థాపించి యాభై ఏళ్లు అవు తున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులందరికీ వివిధ సాంస్కృతిక, ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గెలుపొందిన వారికి ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న స్వర్ణోత్సవాలలో వారికి బహుమతి ప్రదానం చేస్తామని వివరించారు. కార్య క్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర ప్రచురణల విభాగం ఛైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కళాధర్, జిల్లా సహాధ్యక్షులు వెంకటేశ్వర్లు, శివ పార్వతి, జిల్లా కోశాధికారి దౌలా, జిల్లా కార్యదర్శులు ఆదినారాయణ, సాంబశివరావు పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

విజ్ఞాన్ వర్సిటీలో ఘనంగా ఫ్రెషర్స్ డే

గుంటూరు(విద్య),సెప్టెంబరు 15: స్థానిక వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఆదివారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు యూనివర్సిటీ విధివిధానాలు, కల్చర్ గురించి పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. తమ యూనివర్సిటీలో విద్యార్థులు స్వేచ్ఛగా విద్య నభ్యసించ వచ్చని, ఇక్కడ అధ్యాపకులు దగ్గర నుంచి వైస్ చాన్స్‌లర్ వరకు అందరూ అందుబాటులో ఉంటారని అన్నారు. విద్యార్థులు కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునే దిశగా సాగాలని, వైఫల్యాలను సైతం విజయానికి సోపా నంగా మార్చుకోవాలని సూచించారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆటపాటలు, సం గీత వాయిద్యాలతో వర్సిటీ ప్రాంగణమంతా హోరెత్తిపోయింది. ఫ్రెషర్స్ డే లో భాగం గా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. భారత నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతోకీలకమని బీఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ పసుపులేటి మురళీ మనోహర్ అన్నారు. పలకలూరులోని విజ్ఞాన్‌లో ఇంజనీర్స్ డే,ప్రథమ సంవత్సరం బీటెక్ విద్యార్థినుల స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన 'మిస్ ఫ్రెషర్ 2024' పోటీలో ఎంపికైన మొదటి సంవత్సరం విద్యార్థిని వల్లి విజేతగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పాతూరి రాధిక తెలిపారు.

దేశాన్ని విశ్వగురు పీఠంపై నిలపాల్సిన బాధ్యత గురువులదే

● టీడీపీ నాయకుడు తాళ్ళ వెంకటేష్ యాదవ్



వెంకటేష్ యాదవ్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

గుంటూరు(విద్య),సెప్టెంబరు 15: దేశాన్ని విశ్వ గురుపీఠంపై నిలపాల్సిన బాధ్యత ఉపా ,ధ్యాయు లదేనని ప్రముఖ పారి శ్రామిక వేత్త, తెలుగుదేశం పార్టీ నాయ కులు తాళ్ల వెంకటేష్ యాదవ్ అన్నారు. డెమొక్రటిక్ పీఆర్టీయూ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డీ.శ్రీను అధ్యక్షతన ప్రభుత్వ పాఠశాలల విజయ భేరి విద్యా సదస్సు ఆదివారం నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. డెమొక్రటిక్ పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వ పాఠశాలలలో ఉత్తమ ఫలితాలు సాధించినప్రధానోపాధ్యాయులను,ఉపాధ్యా యులను, వివిధ క్రీడలలో రాష్ట్ర , జాతీయ స్థాయిలో రాణించేలా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయులను గుర్తించి వారిని ప్రోత్సాహిస్తామని తెలి పారు. కార్య క్రమంలో టి.సంపత్, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కరీముల్లా చౌదరి, జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జే. జ్ఞానేశ్వరరావు, బి. కుమారరాజు, మహిళా నాయకురాలు పద్మకోటి, జిల్లా విద్యాశాఖ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ నిర్మల, ఉర్దూ డిఐ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

యాదవ మహా సంఘం జిల్లా అధ్యక్షుడిగా తాళ్ల నాగరాజు

గుంటూరు, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): అఖిలభారత యాదవ మహా సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా మిర్చి యార్డు మాజీ డైరెక్టర్ తాళ్ల నాగరాజు యాదవ్ నియమి తుడయ్యారు. ఆదివారం గుంటూరులో నిర్వహించిన సమావేశంలో అఖిల యాదవ మహా సంఘం జిల్లా, నగర అధ్యక్షుల ఎన్నిక జరిగింది. నగర అధ్య క్షుడుగా కొండేపి శేఖర్ యాదవ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్, కార్య దర్శి కె.ఎల్.పి.యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు యా.పేరయ్య యాదవ్, పి.బాలయ్య పాల్గొన్నారు.

వీఆర్‌విత్ ఆధ్వర్యంలో రక్తదానం



గుంటూరు(విద్య),సెప్టెంబరు 15: స్థానిక బిఆర్ స్టేడియంలో విఆర్‌విత్ ఆధ్వర్యంలో ఆదివారం రక్త దాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన స్టెప్ మేనేజర్ బీ.రాధిక రక్తదాతలకు సర్టిఫికెట్లు అంద జేశారు. యువత రక్తదానం శిబిరాల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో విఆర్‌విత్ ఫౌండేషన్ ఛైర్మన్ ఎస్.అయ్యప్ప పాల్గొన్నారు.

నేత్రోత్సవంగా అమరావతి నృత్యోత్సవం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 15: స్థానిక బృందావనగార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా కే ఆర్ కే ఎం మెమోరియల్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కార్యదర్శి కొకా విజయలక్ష్మి ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహిస్తున్న 8వ అమరావతి నృత్యోత్సవం-2024 (భారతీయ నాట్యరీతుల సమ్మేళనం) కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. కేఆర్‌కేఎం అకాడమీ విద్యార్థుల మహా గణపతిం, జతిస్వరం, రామాయణ శబ్దం, ఆనందతాండవమాడే శివుడు ప్రదర్శ నలు ఆకట్టుకున్నాయి. అనంతరం కర్ణాటక కళారత్న అవార్డు గ్రహీత అంతర్జాతీయ కళాకారుడు గురు సత్యనారాణ రాజుచే ప్రదర్శించబడిన రామకథ ప్రదర్శన ఆసక్తి కరంగా సాగింది. రామాయణంలోని వివిధ ఘట్టాలతో ఈ ప్రదర్శన రూపొందించారు. సభా కార్యక్రమం అనంతరం కళాకారులను, అతిథులను నిర్వాహకులు సత్కరిం చారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి, ఆడిటర్ రామరాజు శ్రీనివాస్, ఆలయ పాలకమండలి అధ్యక్షుడు మస్తానయ్య, వీవీఐటీ ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ పాల్గొన్నారు.



కూచిపూడి నృత్యం ప్రదర్శిస్తున్న చిన్నారులు



భరత నాట్యాన్ని ప్రదర్శిస్తున్న గురు సత్యనారాణ రాజు

ఏపీపీఎస్సీ పోటీ పరీక్షల ప్రత్యేకం

లెటర్ రిపీటెడ్ సిరీస్

రీజనింగ్



వివిధ రకాలైన సిరీస్ పద్ధతులు:

1. **abc/bca/cab/abc.**
మొదటి సమూహంలో చివరి రెండు అక్షరాలు రెండో సమూహంలో మొదటి రెండు అక్షరాలుగా, మొదటి సమూహంలో మొదటి అక్షరం రెండో సమూహంలో చివరి అక్షరంగా ఉన్నది. రెండో సమూహంలో చివరి రెండు అక్షరాలు మూడో సమూహంలో మొదటి రెండు అక్షరాలుగా, రెండో సమూహంలో మొదటి అక్షరం మూడో సమూహంలో చివరి అక్షరంగా ఉన్నది. ఈ విధంగా ఒక క్రమపద్ధతిని ఈ సిరీస్ అనుసరించింది.

2. **aaa/bbb/ccc/aaa**
ప్రతి సమూహంలో ఒక అక్షరమే మూడుసార్లు ఉన్నది.

3. **acac/abab/acac/abab**
acac/abab అనే అక్షరాల సమూహాలు రెండుసార్లు రిపీట్ అయ్యాయి.

4. **ab/aab/aaab/aaaab**
రెండో సమూహాన్ని పరిశీలిస్తే రెండో సమూహం నుంచి ప్రతి సమూహంలోను దాని ముందు సమూహంలోని అక్షరాలతోపాటు ఒక 'a' అదనంగా చేరుతున్నది.

5. **abca/abcb/abcc/abca**
ప్రతి సమూహంలోను మొదటి మూడు అక్షరాలుగా abcలే రిపీట్ అయ్యాయి. మొదటి సమూహంలో చివరి అక్షరంగా a, రెండో సమూహంలో చివరి అక్షరంగా b, మూడో సమూహంలో చివరి అక్షరంగా c ఉన్నది. ఈ విధంగా కచ్చితమైన పద్ధతిని ఈ సిరీస్ అనుసరించింది.

6. **abcd/bcda/cdab/dabc/adcb.**
మొదటి సమూహంలో చివరి మూడు అక్షరాలు రెండో సమూహంలో మొదటి మూడు అక్షరాలుగా, మొదటి సమూహంలో ఒకటో అక్షరం రెండో సమూహంలో చివరి అక్షరంగా ఉన్నది. రెండో సమూహంలో చివరి మూడు అక్షరాలు మూడో సమూహంలో మొదటి మూడు అక్షరాలుగా, రెండో సమూహంలో మొదటి అక్షరం మూడో సమూహంలో చివరి అక్షరంగా ఉన్నది. ఈ విధంగా ఒక సక్రమమైన చెయిన్ పద్ధతిని ఈ సిరీస్ అనుసరించింది.

7. **PQQ/QRR/RPP/PQQ**
ప్రతి సమూహంలో చివరి రెండు అక్షరాలు ఒకటే.

8. **aab/bbc/cca/aab**
ప్రతి సమూహంలో మొదటి రెండు అక్షరాలు ఒకటే.

9. **ab/abb/abbb/abbbb**
రెండో సమూహాన్ని పరిశీలిస్తే రెండో సమూహం నుంచి ప్రతి సమూహంలోను దాని ముందు సమూహంలోని అక్షరాలతో పాటు ఒక 'b' అదనంగా చేరుతున్నది.

ప్రతి సమూహంలో ఒకే విధమైన అక్షరాలు రిపీట్ అవుతున్నాయి. ఇలాంటి సందర్భాలలో ప్రశ్నలకు సమాధానం రాబట్టడానికి కింద తెలిపిన విధానాన్ని అనుసరించవచ్చు.

ఉదా: P - R - Q - P Q - - Q R

ఎ) QPRPR బి) QPRRP

సి) QRPQP డి) ఏదీకాదు

పై ఉదాహరణలో అక్షరాలు, ఖాళీలు మొత్తం 12 ఉన్నాయి. 12 ఉంటే 3 లేదా 4 స్థానాలను ఒక సమూహంగా విభజించాలని తెలియపరచడం జరిగింది గమనించండి.

ముందుగా తక్కువ స్థానాలుగా అంటే 3 స్థానాలుగా విభజించాలి. సరిచూసిన తదుపరి కచ్చితమైన సమాధానం రావడానికి అవకాశం లేనప్పుడు ఎక్కువ స్థానాలుగా అంటే 4 స్థానాలుగా విభజించుకోవాలి.

మొదట మూడేసి అక్షరాలను ఒక్కొక్క సమూహంగా విభజిస్తే P - R / - Q - / PQ - / - QR.

విభజించిన తరవాత గమనించిన మొదటి, మూడో సమూహంలో మొదటి అక్షరం P ఉన్నది. అందువల్ల రెండు, నాలుగు సమూహంలో మొదటి అక్షరం 'P' అవుతుంది. ఇప్పుడు రెండు, నాలుగు సమూహాల్లో మొదటి అక్షరంగా 'P' ఉంచినప్పుడు పై అక్షర క్రమం (లెటర్) కింది విధంగా ఏర్పడుతుంది.

P - R / PQ - / PQ - / PQR

ఇప్పుడు మళ్లీ గమనిస్తే రెండు, మూడు, నాలుగు సమూహాల్లో రెండో అక్షరంగా 'Q' ఉన్నది. కాబట్టి మొదటి సమూహంలో కూడా రెండో అక్షరం 'Q' అవుతుంది. ఇప్పుడు మొదటి సమూహంలో 'Q'ను ఉంచితే పై అక్షర క్రమం(లెటర్ సిరీస్) కింది విధంగా ఏర్పడుతుంది.

PQR /PQ - / PQ - / PQR

ఇప్పుడు మళ్లీ గమనిస్తే మొదటి, నాలుగు అక్షర సమూహంలో మూడో అక్షరంగా R ఉన్నది. అందువల్ల రెండు, మూడో సమూహంలో కూడా మూడో అక్షరం R అవుతుంది. ఇప్పుడు రెండు, మూడో సమూహంలో మూడో అక్షరంగా R ఉంచితే పై అక్షర క్రమం (లెటర్ సిరీస్) కింది విధంగా ఏర్పడుతుంది.

PQR / PQR / PQR /PQR

ఇప్పుడు అక్షర క్రమం పూర్తి అయింది. పైన ఖాళీలలో గల అక్షరాలు QPRRP ఇది సమాధానం అవుతుంది. ఆప్షన్స్‌లో QPRRP అనేది (బి)లో ఉన్నది. సమాధానం (బి) అవుతుంది.

మిగిలిన 6 నుంచి 18 వరకు ఉన్న పద్ధతుల్లో ఐచ్ఛికాల్లో ఇచ్చిన అక్షరాలను ఖాళీల్లో పెట్టుకొని జాగ్రత్తగా పరిశీలించి సమాధానాన్ని కనుగొనాలి. కాబట్టి ఇచ్చిన వివిధ రకాలైన సిరీస్ పద్ధతులను వీలైనన్ని ఎక్కువసార్లు గమనించి దాని కింద ఇచ్చిన వివరణల ఆధారంగా అవి ఏర్పడే విధానాలను అవగాహన చేసుకొని ఈ చాప్టర్‌లోని ప్రశ్నలకు సమర్థవంతంగా సమాధానాలు గుర్తించండి.



డాక్టర్ పండిటి మీనాక్షి పవన్
సీనియర్ ఫ్యాకల్టీ

దిక్సూచి DIKSUCHI

భారత్ అనే పేరును రాజ్యాంగంలో చేర్చాలని 1949 సెప్టెంబరు 18న నిర్వహించిన రాజ్యాంగ పరిషత్ సమావేశంలో కొందరు సభ్యులు కోరారు. 74 సంవత్సరాలు గడిచిన తరవాత కూడా ఆ చర్చ కొనసాగుతూనే ఉంది. 2023లో భారతదేశంలో కీలకమైన జీ-20 శిఖరాగ్ర సమావేశాల ప్రారంభ సన్నాహాల సందర్భంగా జరిగిన సంఘటనలు/ చర్చలతో ఈ డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది.

గ్రూప్-1 మెయిన్స్ ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ



ఇండియా వర్సెస్ భారత్

ఒక దేశం రెండు పేర్లు

అయితే ఈసారి చర్చను పరిష్కరించే అంబేద్కర్ లేరు. 2023 సెప్టెంబరులో జీ-20 సమావేశాల సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీ-20 అతిథులకు పంపిన అధికారిక విందు ఆహ్వానంలో 'ద ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులు 'ద ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించారు. సమావేశాలు నిర్వహించిన ప్రదేశానికి 'భారత మండపం' అని పేరు పెట్టారు. సమావేశాల్లో ప్రధాని ముందున్న నేమ్‌ప్లేట్‌పై భారత్ అని పేర్కొన్నారు. దీంతో 2023 సెప్టెంబరు 18న ప్రారంభమైన పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఇండియా పేరును భారత్‌గా అధికారికంగా రాజ్యాంగ సవరణ ద్వారా మార్చగలరనే ఊహాగానాలకు దారితీసింది. దీంతో ఒక్కసారిగా ఇండియా/భారత్ అనే పదాలపై ఒకింత ఆసక్తికరమైన చర్చ ప్రజాబాహుళ్యంలోకి వచ్చింది.

గతంలో ఈ అంశంపై మూడు సార్లు సుప్రీంకోర్టులో కేసులు దాఖలైనప్పటికీ, రాజ్యాంగ పరిషత్‌లో తప్ప మళ్లీ ఇంత పెద్ద ఎత్తున ప్రజాబాహుళ్యంలో ఎప్పుడూ చర్చకు రాలేదు. అయితే అందరూ ఊహించినట్లుగా పార్లమెంటులో ఈ అంశంపై ఎలాంటి తీర్మానం ప్రవేశపెట్టకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా ఈ అంశంపై రాజ్యాంగ పరిషత్‌లో జరిగిన చర్చల నుంచి నేటివరకు జరిగిన పరిణామాలను ఒకసారి పరిశీలిద్దాం.

> **రాజ్యాంగ పరిషత్ 1946 డిసెంబరు 9న మొట్టమొదటిసారిగా సమావేశమైనప్పటికీ 1949 సెప్టెంబరు 18 వరకు దేశానికి ఒక 'పేరు'ను ఖరారు చేయలేకపోయింది. దేశానికి పేరుపెట్టే అంశాన్ని కేంద్ర (యూనియన్) రాజ్యాంగ కమిటీకి ఇచ్చింది. ఈ కమిటీ 1947 జూలై 4న జారీ చేసిన నివేదిక ప్రకారం 'ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' పేరును నిర్ణయించారు.**

రాజ్యాంగ రచన విధానం

రాజ్యాంగాన్ని రూపొందించడం చాలా క్లిష్టమైన పని. సంక్షిప్తంగా చెప్పాలంటే రాజ్యాంగ పరిషత్ సభ్యులు ముందుగా రాజ్యాంగంలో ఏయే నిబంధనలను రూపొందించాలనే విషయాలను పరిశీలించి నివేదించడానికి అనేక కమిటీలను ఏర్పాటు చేశారు. తదనంతరం ఈ కమిటీలు తమ నివేదికలను సమర్పించాయి. వీటి ఆధారంగా వివిధ నిబంధనలను రూపొందించారు. వీటిని ఉపయోగించి రాజ్యాంగ సలహాదారు సర్ బి.ఎన్.రావు రాజ్యాంగ ముసాయిదాను సిద్ధం చేశారు. ఆ తరవాత ముసాయిదాను డ్రాఫ్టింగ్ కమిటీకి పంపారు. అది దానిపై చర్చించి అవసరమైన మార్పులు, చేర్పులను చేసింది. సవరించిన ముసాయిదాను అసెంబ్లీ, ప్రొవిన్షియల్ లెజిస్లేచర్లు, ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు, మంత్రిత్వశాఖలు, ఫెడరల్ కోర్టు, హైకోర్టు సభ్యులకు పంపడంతోపాటు ప్రజల నుంచి విన్నపాలు స్వీకరించడానికి అందుబాటులో ఉంచారు. వారు తమ సూచనలను సమర్పించారు. ఆ తరవాత ముసాయిదా కమిటీ ఛైర్మన్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దీనిని రాజ్యాంగ పరిషత్ అధ్యక్షునికి సమర్పించారు. ముసాయిదా రాజ్యాంగంపై సుదీర్ఘంగా చర్చించి, దానికి మార్పులు, చేర్పులు చేశారు. ఈ సవరణల ఫలితంగా భారత రాజ్యాంగం రూపుదిద్దుకుంది.

రాజ్యాంగ పరిషత్ 1946 డిసెంబరు 9న మొట్టమొదటిసారిగా సమావేశమైనప్పటికీ 1949 సెప్టెంబరు 18 వరకు దేశానికి ఒక 'పేరు'ను ఖరారు చేయలేకపోయింది. దేశానికి పేరుపెట్టే అంశాన్ని కేంద్ర(యూనియన్) రాజ్యాంగ కమిటీకి ఇచ్చింది. ఈ కమిటీ 1947 జూలై 4న జారీ చేసిన నివేదిక ప్రకారం 'ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' పేరును నిర్ణయించారు.

'భారత రాజ్యాంగంలో రాష్ట్రాల యూనియన్' అనే భావన కెనడియన్(బ్రిటిష్ నార్త్-అమెరికన్) చట్టం నుంచి స్వీకరించారు. బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్యను ఏర్పర్చడానికి రాజ్యాంగంలో 'రాష్ట్రాల యూనియన్' అనే పదాలను పొందుపరిచారు.

> **'భారత రాజ్యాంగంలో రాష్ట్రాల యూనియన్' అనే భావన కెనడియన్(బ్రిటిష్ నార్త్-అమెరికన్) చట్టం నుంచి స్వీకరించారు. బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్యను ఏర్పర్చడానికి రాజ్యాంగంలో 'రాష్ట్రాల యూనియన్' అనే పదాలను పొందుపరిచారు.**

భరత్‌వర్ష్ అని పేర్కొనాలి

ఆర్టికల్-1(1) కింద ఈ రాజ్యాంగం ప్రారంభమైన తేదీ నుంచి ఇండియా ఒక సమాఖ్యగా ఉంటుందని సలహాదారు సర్ బి.ఎన్.రావు పేర్కొన్నారు. అయితే బి.ఎన్.రావు ముసాయిదా పంపిణీ చేసినప్పుడు ఈ రాజ్యాంగం ప్రారంభం నుంచి భారతదేశం రాష్ట్రాల యూనియన్‌గా ఉంటుందన్న వివరణను చేర్చాలని కేంద్ర రాజ్యాంగ కమిటీ సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును చివరికి ముసాయిదా కమిటీ రూపొందించిన రాజ్యాంగ ముసాయిదాలో చేర్చారు. ఈ ముసాయిదాను సభ్యులకు సర్క్యులేట్ చేసినప్పుడు ఉపేంద్రనాథ్ బర్మన్ ఇండియాకు బదులుగా 'భరత్‌వర్ష్' అనే పదాన్ని డ్రాఫ్ట్ అంతటా ఉపయోగించాలని కోరారు. ఈ సూచనను ముసాయిదా కమిటీ తిరస్కరించింది. కారణం ఇండియా అనే పదం ప్రస్తుతం ఒకటిన్నర శతాబ్దాలకు పైగా వాడుకలో ఉండటమే కాకుండా అంతర్జాతీయంగా కూడా ప్రసిద్ధి చెందింది. కాబట్టి ముసాయిదా అంతటా దానిని భరత్ వర్ష్‌గా మార్చడం మంచిది కాదని రాజ్యాంగ పరిషత్‌కు సమర్పించిన చివరి ముసాయిదాలో ఇండియా అనే పదాన్ని ఉపయోగించారు.

ఆర్టికల్-1 : ఇండియా అది భారత్: ఆర్టికల్-1పై రాజ్యాంగ పరిషత్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగింది. శిబ్బన్‌లాల్ సక్సేనా ఇండియాను భరత్‌వర్ష్ అని సంబోధించేలా అనేక సవరణలను ప్రవేశపెట్టారు. ఉదాహరణకు 1948 నవంబరు 15న 'యూనియన్ పేరు భారత్' అని ఒక సవరణను ప్రవేశపెట్టారు. అలాగే రాజ్యాంగ అధికారులను కాన్‌స్టిట్యూషనల్ ఆఫీసర్స్ ఆఫ్ ఇండియాగా కాకుండా, కాన్‌స్టిట్యూషనల్ ఆఫీసర్స్ ఆఫ్ భారత్‌గా సంబోధించాలని కోరారు. అదేవిధంగా చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాను చీఫ్ జస్టిస్ ఆఫ్ భారత్‌గా సంబోధించాలని సవరణలను ప్రవేశపెట్టారు. అయితే ఆయన ప్రవేశపెట్టిన సవరణ తీర్మానాలన్నింటినీ రాజ్యాంగ పరిషత్ తిరస్కరించింది.

● 1949 సెప్టెంబరు 17న రాజ్యాంగ పరిషత్ సభా సమావేశం ముగియడానికి అరగంట మాత్రమే మిగిలి ఉంది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇండియా అనే పేరును తాను ఇష్టపడతానని స్థిరంగా పేర్కొన్నాడు. చరిత్ర అంతటా, గత సంవత్సరాల్లో భారతదేశాన్ని ఇండియాగా పిలిచేవారు. 'యుఎన్'లో సభ్యునిగా మన దేశం పేరు ఇండియా అని అనేక అంతర్జాతీయ ఒప్పందాలపై ఇండియా అనే పేరుతోనే సంతకం చేసిందని పేర్కొన్నాడు. అయితే ఆశ్చర్యకరంగా 1949 సెప్టెంబరు 17న ఆర్టికల్ '1'ని సవరిస్తూ 'ఇండియా అది భారత్' అని సవరణను ప్రవేశపెట్టారు. ఈ మార్పుపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎలాంటి వివరణను ఇవ్వలేదు.



డాక్టర్ సుంకర రమాదేవి,
అసిస్టెంట్ ప్రొఫెసర్

ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం

● కమాన్‌కట్ట విరగడంతో పంటకాల్వలోకి దూసుకెళ్లిన బస్సు

దుగ్గిరాల, సెప్టెంబరు 15: ప్రమాదవశాత్తు, కమాన్‌కట్ట విరగడంతో ఆర్టీసీ బస్సు పంటకాల్వలోకి దూసుకెళ్లింది. ఆదివారం ఉదయం వల్లభాపురం నుంచి 30 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఆర్టీసీ బస్సు ఈమని సమీపంలోకి వస్తుండగా ముందువైపు కమాన్‌కట్ట దెబ్బతిని కొంతభాగం విరిగి అదుపుతప్పింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రక్కనే ఉన్న పంటకాల్వలోకి వెళ్లి ఆగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రయాణికులు ఒకరిద్దరు మినహా ఎవరికీ పెద్దగా గాయాలు కాలేదు. గడచిన ఐదేళ్లలో పూర్తిగా దెబ్బతిని గుంతలమయమైన రోడ్లపై, కాలం తీరిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన బస్సు నుంచి ప్రయాణికులందరినీ, పొలాలకు వెళుతున్న రైతులు బయటకు తీసుకువచ్చి, ఆటోల్లో పంపించారు.

హీమోఫీలియా బాధితులకు ఉచిత ఇంజెక్షన్లు

మంగళగిరి, సెప్టెంబరు 15: హీమోఫీలియా బాధితులకు వ్యాధి నుంచి ఉపశమనం పొందేందుకు అవసరమైన ఇంజెక్షన్లను హీమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్, ఇంటాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. మంగళగిరి స్టేషన్ రోడ్డులోని హీమోఫీలియా కేర్ సెంటర్లో సొసైటీ కార్యదర్శి డాక్టర్ మాగంటి ప్రసాద్, సొసైటీ ప్రతినిధులకు బాధితులకు ఇంజెక్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ హీమోఫీలియా జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధి అన్నారు. బాధితులకు తాత్కాలిక ఉపశమనం కోసం వేలాది రూపాయల విలువైన ఇంజెక్షన్లు అవసరమని, ఇంటాస్ సంస్థ సౌజన్యంతో ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు రామకృష్ణ, సుజాత, ఇంటాస్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యలో రాణించేందుకు ప్రణాళికతో చదవాలి

● టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధానకార్యదర్శి పోతినేని

దుగ్గిరాల, సెప్టెంబరు 15: ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని విద్యలో రాణించేందుకు ప్రణాళికతో చదవాలని గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. రేవేంద్రపాడులోని హారికా జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ అన్నె నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పోతినేని ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. మంగళగిరి ఎయిమ్స్ వైద్యురాలు డాక్టర్ వీ దీప్తి, ప్రిన్సిపాల్ కేవీ రమణ, డైరెక్టర్ కే కిరణ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముంపు వ్యవసాయ భూముల పరిశీలన

తాడేపల్లి, సెప్టెంబరు 15: మండలపరిధి ఉండవల్లిలోని ముంపు ప్రాంత వ్యవసాయ మాగాణి భూములను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకర్, ప్రతినిధులు కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ఉండవల్లి ప్రాంతంలో నష్టపోయిన వరి రైతులకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం ఇవ్వాలని, లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌లో ముంపునకు గురైన మోటార్లను తక్షణమే రిపేరు చేసి అందించాలని, విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో కె.ఈశ్వర్‌రెడ్డి, ఎస్‌కే ఎర్రపీరు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి రైతు సంఘం నివాళి

తాడేపల్లి, సెప్టెంబరు 15: తాడేపల్లి మండలం ఉండవల్లిలో సుందరయ్య చౌక్ వద్ద రైతు సంఘం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఎం సీనియర్ నాయకుడు, రైతు సంఘం నేత జొన్నా శివశంకర్ మాట్లాడుతూ సీతారాం నిబద్ధత గల నేత అని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె.ఈశ్వర్‌రెడ్డి, వీరాస్వామి, ఎస్‌కే ఎర్రపీరు, శ్రీనివాసరావు, ఈమని రామారావు, సోమయ్య, గుంటక శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం

● జనచైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

పెదనందిపాడు, సెప్టెంబరు 15 : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని జనచైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. మండలపరిధిలోని నాగభైరువారిపాలెంలో మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో వడ్లమూడి హరిబాబు జ్ఞాపకార్థం కుమారుడు శివయ్య సహకారంతో ఆదివారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు.

వరద బాధితులకు కొనసాగుతున్న సాయం



బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ, ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ప్రతినిధులు



కాకుమానులో నిత్యావసరాలు పంపుతున్న టీడీపీ నాయకులు

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 15: యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో విజయవాడ, మంగళగిరి ప్రాంతాల్లోని వరద బాధితులకు ఆదివారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేశ్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ప్రతినిధులు కందూరి రాములు, ప్రశాంత్, జీవన్, సాయికిరణ్, ఇన్ఫోసిస్ ప్రతినిధులు ఆదిత్య వేదాంతం, సుమంత్, కృష్ణ, యూసుఫ్, పారేపల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం నేతలు పాల్గొన్నారు.

అంకవరప్రసాద్ జ్ఞాపకార్థం నిత్యావసరాల పంపిణీ

మంగళగిరి, సెప్టెంబరు 15: మంగళగిరి మండల టీడీపీ నేత ఆరుద్ర అంకవరప్రసాద్ పదో వర్ధంతిని పురస్కరించుకుని డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో ఆదివారం ఆయన చిత్ర పటానికి నేతలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంక వరప్రసాద్ కుటుంబసభ్యులు వరద బాధితులకు రూ.4 లక్షల విలువైన నిత్యావసరాలు, కూరగాయలను పంపించారు. ఈ వాహనాన్ని టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, మంగళగిరి, దుగ్గిరాల అధ్యక్షులు తోట పార్థసారధి, కేసంనేని శ్రీఅనిత, నేతలు అంకమ్మరావు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



బోరుపాలెం పెదలంకలో దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీటీసీ గిరిజ, దాత శ్రీనివాసరావు

దుప్పట్లు, సామగ్రి అందజేత

కాకుమాను, సెప్టెంబరు 15: వరద బాధితులకు అండగా ఉండాలని టీడీపీ పిలుపు మేరకు కాకుమానులో ఆదివారం దుప్పట్లు, చీరలను ప్రత్యేక వాహనంలో కండ్రిగ, సింగ్‌నగర్ తదితర ప్రాంతాలకు తరలించారు. కొద్ది రోజుల నుంచి విరాళాలను సేకరించడంతో పాటు బాధితులకు అవసరమైన చీరలు, దుప్పట్లను పంపణీ చేయనున్నట్లు మాజీ ఎంపీపీ రాంగోపాల్, గ్రామ అధ్యక్షుడు నల్లమోతు పూర్ణచంద్రరావు అన్నారు. కార్యక్రమంలో చలపతిరావు, ప్యారీజాన్ తదితరులు పాల్గొన్నారు.

పెదలంక వాసులకు దుస్తుల పంపిణీ

తుళ్లూరు, సెప్టెంబరు 15: రాయపూడి, బోరుపాలెం పెదలంక వాసులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. వరద రావటంతో పశువులకు మేత కొరవడింది. గమనించిన దాత నీరుకొండ శ్రీనివాసరావు ఆదివారం పెదలంకకు వరిగడ్డిని అందించారు. దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దొండపాడు మాజీ ఎంపీటీసీ షైనేని గిరిజ, బోరుపాలెం టీడీపీ అధ్యక్షుడు కట్టా నరసింహారావు తదితరులు పాల్గొని వరద బాధితులకు అందజేశారు.

కోలాహలంగా గణనాధుడి శోభాయాత్ర

● నిమజ్జనానికి తరలిన భారీ విగ్రహాలు

● అడుగడుగునా భక్తుల ప్రత్యేక పూజలు



కుంచనపల్లిలో ఊరేగింపు



ప్రత్తిపాడులో చౌదరి యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన వేడుకలు

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 15: మంగళగిరి పట్టణంలో గణేశ్ శోభాయాత్ర ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. మంగళగిరిలో సామూహిక గణేశ్ నిమజ్జనోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. పాత మంగళగిరి సీతారామస్వామి కోవెల కేంద్రంగా ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు శోభాయాత్ర ప్రారంభమైంది. అక్కడి నుంచి దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు వంతెన వద్ద కాలువలో నిమజ్జనం చేశారు. మేళతాళాలు, కనక తప్పెట్లు, తీన్‌మార్ వాయిద్యాలు, డీజే, బాణసంచా కాల్పులు, విచిత్ర వేషధారణలతో శోభాయాత్ర ఆసాంతం కోలాహలంగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

తాడేపల్లి, సెప్టెంబరు 15: తాడేపల్లి మండలం కుంచనపల్లిలో జై గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 4వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 27 కేజీల లడ్డు వేలం వేయగా అంగడి గోపి రూ.2,11,116లకు కైవసం చేసుకున్నాడు. గ్రామంలో డీజేలు, తీన్‌మార్‌తో గణనాథుడిని ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కుంచనపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు. తాడేపల్లి ప్రాతూరు రోడ్డులోని అపర్ణ అమరావతి-1 అపార్టుమెంట్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 15 కేజీల లడ్డును ఫార్చ్యూన్ గ్రూప్ ఎండీ కొండా ప్రతాప్‌రెడ్డి రూ.4లక్షల 59వేలకు లడ్డును దక్కించుకున్నారు.

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 15: పట్టణంలోని వీసా విఘ్నేశ్వరుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 25 కేజీల లడ్డును వేలంపాటలో రూ.2 లక్షల 70వేలకు మేకా భాస్కర్‌రెడ్డి కైవసం చేసుకోగా, 10 కేజీల లడ్డును రూ.77,777లకు ఈమని శివారెడ్డి అండ్ సన్స్ కైవసం చేసుకున్నారు. స్వామివారి మణిహారాన్ని రూ.లక్షా 15వేలకు వేలంపాటలో గుంటక శ్రీనివాసరెడ్డి అండ్ సన్స్ దక్కించుకున్నారు.

దుగ్గిరాల, సెప్టెంబరు 15: మండలంలోని పలు గ్రామాల్లో గణేషుని నిమజ్జనోత్సవాలు ఆదివారం నిర్వహించారు. చిలువూరులో గణేష్ యువత ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ఎంపీపీ షేక్ జబీన్, ఎంపీటీసీ రోజ మరియమ్మ, టీడీపీ మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, హైకోర్టు న్యాయవాది ఉమేష్‌చంద్ర, నందం అబద్ధయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు, సెప్టెంబరు 15: ప్రత్తిపాడులో చౌదరి యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చౌదరి బజారులో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లడ్డు వేలంలో యలవర్తి సాంబశివరావు రూ.2.60 లక్షలకు లడ్డును దక్కించుకున్నారు. ప్రత్తిపాడు ప్రధాన వీధుల్లో గణపయ్య విగ్రహానికి ముందు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఉంచి ఊరేగింపు చేశారు.

కాకుమాను, సెప్టెంబరు 15: కాకుమానులో రామాలయం, అప్పాపురం ఎంపీపీ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన వేడుకలను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అప్పాపురం కొమ్మమూరు కాలువల వద్ద విగ్రహాలను నిమజ్జనం చేశారు.

తుళ్లూరు, సెప్టెంబరు 15: మండలపరిధి వెంకటపాలెంలో వినాయకుడి లడ్డూను రూ.4.75 లక్షలకు పాటిబండ్ల జగదీష్ కైవసం చేసుకున్నారు. గణేశ్ విగ్రహాన్ని ఊరేగించిన అనంతరం కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

పెదనందిపాడు, సెప్టెంబరు 15: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. స్థానిక తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సీపీఎం శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు ఛానెల్ పొడిగింపునకు అవసరమైన నిధులు కేటాయించి, వెంటనే పనులు ప్రారంభించాలని, నల్లమడ ఆధునికీకరణ కూడా చేపట్టాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల మరమ్మతులకు నోచుకోలేదని, పంట కాలువల్లో పూడికతీత కూడా చేపట్టలేదని ఆరోపించారు. మరమ్మతులు, పూడికతీత పనులు చేపట్టాలని తెలిపారు. వరద కారణంగా నష్టపోయిన సాగుదారుడికే పరిహారం అందించాలన్నారు. అనంతరం గ్రామాల్లో, ప్రజా సమస్యలపై 8 తీర్మానాలు చేసి ఏకగ్రీవంగా ఆమోదించారు. తొలుత సీతారాం ఏచూరి, తేళ్ళ నారాయణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, సంఘ నాయకులు దొప్పలపూడి రమేష్‌బాబు, కొత్త వెంకటశివ, జంపని రామారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మండల నూతన కార్యదర్శిగా దొప్పలపూడి రమేష్‌బాబు, సహాయ కార్యదర్శిగా కొత్త వెంకటశివరావు, సభ్యులుగా కాపు వెంకటసుబ్బారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు, పఠాన్ సలీం, అన్నలదాసు ఆశీర్వాదం, మర్రి లక్ష్మీ, షేక్ షమీ, చుక్కా యానాదులు, పి.భువనేశ్వరి, ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కరాటేలో సత్తా చాటిన ఎంఎంకే విద్యార్థులు



కరాటే పోటీల్లో పతకాలను సాధించిన మంగళగిరి చిన్నారులు

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 15 : ఏలూరులో ఆదివారం జరిగిన నేషనల్ ఓపెన్ షోటోఖాన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మంగళగిరి ఎంఎంకే స్టేడియం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారు. కుమిటే అండర్-16 బాలుర విభాగంలో జే మోహన్‌సాయి స్వర్ణ పతకం, అండర్-14లో కే మహర్షిసాయి స్వర్ణం, కే నీరజ్‌కుమార్ కాంస్యం, అండర్-12 విభాగంలో డీ మోనిష్ కేతన్ రజతం, కటాస్ అండర్-17లో వీ శ్రీరామ్ స్వర్ణ పతకం సాధించారు. బాలికల అండర్-12 విభాగంలో ఎస్ హేమావతి స్వర్ణం, సుమ కాంస్య పతకాలను సొంతం చేసుకున్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఎంఎంకే స్టేడియం ప్రతినిధులు, కోచ్ డీ ప్రభాకర్ అభినందించారు.

సేంద్రియ సాగుదే భవిష్యత్తు

● నాబార్డ్ జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్

వట్టిచెరుకూరు, సెప్టెంబరు 15: రైతులు సేంద్రియ సాగుపై దృష్టి సారించినప్పుడే వ్యవసాయానికి భవిష్యత్తు ఉంటుందని నాబార్డ్ గుంటూరు జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్ శరత్ అన్నారు. కొర్నెపాడులోని రైతునేస్తం ఫౌండేషన్ మూడు రోజుల రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం జరిగిన ముగింపు సమావేశంలో శరత్ ముఖ్యఅతిథిగా పాల్గొని సేంద్రియ సాగు అభివృద్ధికి ప్రభుత్వం అనేక రకాలుగా ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఏడుకొండలు, శబరీనాథ్, ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు

● ప్రాజెక్టు ఎగ్జిక్యూటీవ్ అధికారి కిరణ్మయి

ఫిరంగిపురం, సెప్టెంబరు 15: ప్రకృతి వ్యవసాయం వల్ల ఆరోగ్యానికి, దిగుబడులకు, భూసారానికి, చీడ పీడల నివారణకు మేలు చేస్తాయని ప్రాజెక్టు ఎగ్జిక్యూటీవ్ అధికారి కిరణ్మయి అన్నారు. ఆదివారం వేములూరిపాడు గ్రామంలో నోడల్ మేకర్ ఇర్ల వెంకటేశ్వర్లు, బీహెచ్ వెంకటేశ్వరరావు, కే సాంబశివరావు పత్తి పంటలను, అలాగే రసాయన వ్యవసాయం చేస్తున్న రమాదేవి, సిద్ధం శ్రీనివాసరావు, బీహెచ్ కొండలరావు పంట పొలాలను రాష్ట్ర టీం బృందం సభ్యులు ఆదివారం పరిశీలించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పంటలుగా మునగ, ఆముదం, తీగ జాతి చెట్లను వారు గమనించారు. కనుకనే రైతులందరూ ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా పంటలు పండించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా డీపీపీ బాషా, జిల్లా ఎన్‌ఎఫ్‌ఏ, ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

సీఎం సహాయనిధికి రూ.50వేలు విరాళం



విరాళం చెక్కును ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు అందిస్తున్న ఉప్పాల కన్నా

తెనాలి రూరల్, సెప్టెంబరు 15: వరద బాధితుల సహాయార్థం తెలుగు యువత నాయకుడు ఉప్పాల కన్నా రూ.50వేలు విరాళం చెక్కును మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు అందజేశారు. ఆదివారం ఉప్పాల కన్నా జన్మదినంను పురస్కరించుకుని వరద బాధితులకు తనవంతు సాయం అందించేందుకు గుంటూరులో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కలిసి చెక్కును అందించారు. ఈ సందర్భంగా కన్నాను ఆలపాటి, పలువురు టీడీపీ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న సంస్థ సభ్యులు

వరద బాధితులకు మానవతా సంస్థ సాయం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 15: వరద బాధితులకు మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ చేశారు. 350 కుటుంబాలకు సరుకులు, 450 కుటుంబాలకు దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేశామని ఆదివారం సంస్థ చైర్మన్ కొలసాని రాంచంద్ తెలిపారు. వరద ప్రభావిత గ్రామాలైన పెదలంక, ఆముదాలలంక, గుంటూరుగూడెం, పెసర్లంక గ్రామాల్లో సాయం అందజేశామన్నారు. నిత్యవసరాలు జ్యూట్‌బ్యాగ్‌లో ఉంచి బాధితులకు అందించామన్నారు. కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం, కటకం ప్రసాద్, కళావతి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఉపకార వేతనాలు అందిస్తున్న మాజీ మంత్రి ఆలపాటి

పేద విద్యార్థులకు సాయం అభినందనీయం

● మాజీ మంత్రి ఆలపాటి

తెనాలి అర్బన్, సెప్టెంబరు 15: పేద విద్యార్థులకు వసతి, భోజనం కల్పించడమే కాకుండా వారి చదువులకు ఉపకార వేతనాలు ఇచ్చి సాయం చేయడం అభినందనీయమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. శ్రీకన్యకా పరమేశ్వరి వైశ్య విద్యానిధి హాస్టల్‌లో ఒక్కొక్కరికి రూ.10 వేలు వంతున 50మంది విద్యార్థులకు ఆదివారం స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా దాతల సహకారంతో హాస్టల్‌ను విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నడుపుతున్న కమిటీని అభినందించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో వైశ్యులు ముందుంటారని కొనియాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నతస్థానం చేరాలని, మరికొంతమందికి సాయం చేసేలా ఆలోచన చేయాలన్నారు. సంఘ నాయకులు పెండేల వెంకట్రావు, మద్ది మల్లికార్జునరావు, సుగ్గుల వెంకటప్పయ్య, దేసు యుగంధర్, తాతా శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, సునీల్ ప్రసంగించారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.లక్ష చెక్కును మాజీ మంత్రికి కమిటీ సభ్యులు అందజేశారు.

రేపటి నుంచి స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 15: పట్టణంలో రేపటి నుంచి స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు ప్రాంభమవుతాయని పట్టణ పురపాలక సంఘ కమిషనర్ శేషన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వారి ఆదేశాలతో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నిర్వహిస్తామని కమిషనర్ శేషన్న తెలిపారు. ముఖ్యంగా మూడు ప్రధాన భాగాలుగా నిర్వహిస్తామని అవి స్వచ్ఛతాకి భాగీదారి, సంపూర్ణ స్వచ్ఛత లక్షిత్ ఏక్రై, సఫాయి మిత్ర సురక్ష శిబిర్‌గా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో స్వయం సేవక్ బృందాలు, ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, నెహ్రూ యువజన కేంద్ర వలంటీర్లు, పబ్లిక్ రిప్రజెంటేటివ్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొంటారని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ కాంతారావు

పోస్టల్ ఉద్యోగుల సంక్షేమానికి సొసైటీ విశేష కృషి

తెనాలి అర్బన్, సెప్టెంబరు 15: పోస్టల్ ఉద్యోగుల సంక్షేమానికి తెనాలి పోస్టల్ ఎంప్లాయిస్ సొసైటీ విశేష కృషి చేస్తుందని సొసైటీ చైర్మన్ డీఎల్ కాంతారావు పేర్కొన్నారు. ఏపీ సర్కిల్ సొసైటీల సంయుక్త వార్షిక సమావేశం ఆదివారం ఎన్జీవో కళ్యాణ మండపంలో నిర్వహించారు. కె.సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సొసైటీల నిర్వహణ ఆర్థిక భారం కాకుండా చూడాలన్నారు. రాజధాని పరిధిలోని బేతపూడిలో సొసైటీ భవనం నిర్మించేందుకు తీర్మానించారు. పలువురు సొసైటీల అధ్యక్షులు, కార్యదర్శులు సమావేశంలో హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

అధ్యాపకుడు సతీష్‌కు డాక్టరేట్



సతీష్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 15: కేఎల్ యూనివర్శిటీలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న గొరికపూడి సతీష్‌కు డాక్టరేట్ లభించింది. డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఆప్టిమల్ క్లస్టరింగ్ అండ్ రూటింగ్ మెకానిజం ఫర్ ఇంప్రూవింగ్ ఎనర్జీ ఎఫీషియన్సీ ఇన్ వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్ అనే అంశంపై డాక్టర్ హరికిషన్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ పరిశోధన చేసినందుకుగాను ఏపీ విట్ యూనివర్శిటీ పీహెచ్‌డీ ప్రదానం చేసింది. డాక్టరేట్ పొందిన ఆయనను పలువురు అధ్యాపకులు అభినందించారు.



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

బ్రాహ్మణ పరిషత్ కార్యాలయం ప్రారంభం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 15: బ్రాహ్మణ పరిషత్ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. కొత్తపేట సరోజిని నాయుడు రోడ్డులో నూతన కార్యాలయాన్ని చంద్రశేఖర్ శాస్త్రి ప్రారంభించారు. కార్యవర్గం సమావేశమై బ్రాహ్మణ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, కార్తీక వన సమారాధన నిర్వహణ చర్చించారు. అధ్యక్షుడు కె.పార్థసారధి మాట్లాడుతూ, పేద బ్రాహ్మణ విద్యార్థులు స్కాలర్‌షిప్ కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. 94907 09864లో వివరాలకు సంప్రదించాలని చెప్పారు. కార్యక్రమంలో చింతపల్లి సాయికిరణ్, రామచంద్రమూర్తి, శ్రీనివాసరావు, లక్ష్మణకుమార్, శివకుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

● వేజండ్ల గ్రామంలో రెండు బోర్లు ప్రారంభం



వేజండ్లలో నూతనంగా ఏర్పాటుచేసిన బోర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), సెప్టెంబరు 15: వేజండ్ల గ్రామ తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని వేజండ్ల గ్రామంలో రూ.8లక్షల వ్యయంతో నిర్మించిన రెండు తాగునీటి బోర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2014-19 మధ్య టీడీపీ హయాంలో వేజండ్ల తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చినట్లు గుర్తు చేశారు. రూ. కోటిన్నర వ్యయంతో వేజండ్లలో ఓవర్‌హెడ్ ట్యాంకు, పైపులైన్లు ఏర్పాటు చేశామన్నారు. అయితే ఈ పథకం పనులు నిర్మాణ దశలో ఉండగానే ప్రభుత్వం మారిపోయిందన్నారు. అనంతరం వచ్చిన ఎమ్మెల్యే కేంద్ర ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ కింద వేజండ్లకు మంజూరుచేసిన రూ.85లక్షలను ఆ పథకం కోసం ఖర్చు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నిధులను వినియోగంలోకి తీసుకొచ్చి వేజండ్లలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు షైలా వెంకటరామరాజు, సర్పంచ్ వీరస్వామి, ఇనయ్ తుల్లా, ఖాసిమ్, సిలార్, నన్నసాహెబ్, కుమార్‌రెడ్డి, హరిబాబు, వెంకట్రావు, రవీంద్రబాబు, మూర్తి సుధాకర్, రాజేష్, గంజి రవి, సలీమ్, చంద్రశేఖర్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా నిమజ్జనోత్సవాలు



స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్న గణేష్ యూత్ కన్వీనర్ మురళి, ఉపసర్పంచ్ నాగభూషణం, అనిల్ తదితరులు

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 15: పట్టణంలో వినాయక నవరాత్రులలో భాగంగా చవితి మండపాలలో వినాయకునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్థానిక సుల్తానాబాదులోని వడ్డెర కాలనీలో వడ్డెర సమైక్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో వినాయ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గణేష్ యూత్ కన్వీనర్, టీడీపీ నాయకుడు వీరవల్లి మురళి, అంగలకుదురు ఉపసర్పంచ్ కనగాల నాగభూషణంలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వీరవల్లి మురళి మాట్లాడుతూ వడ్డెర సమైక్య యూత్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సమైక్య సేవా సమితి సభ్యులు సిద్ధాంతి శ్రీనివాసరావు, అనిల్, వెంకగ్రావు, వెంకటేష్, సత్యనారాయణ, కనకరాజు, చిన్నదుర్గారావు, ఏసుబాబు, శ్రీను, గోపి, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 9: పట్టణంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని శ్రీవరసిద్ధి వినాయక మిత్ర బృందం సభ్యులు నిర్వహించారు. స్థానిక సాలిపేటలోని భిక్షావతి బజార్‌లో ఆదివారం శ్రీవరసిద్ధి వినాయక మిత్ర బృందం నవరాత్రులలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు వాసు, వీవీ నందు, మల్లికార్జునరావు, నాగేశ్వరావు, పవన్ కల్యాణ్, కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గడిగుంటపాలెంలో...

తెనాలి రూరల్, సెప్టెంబరు 15: మండలంలోని జగ్గడిగుంటపాలెంలో వినాయక చవితి ఉత్సవాల్లో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ప్రియదర్శిని గౌడకాలనీలో మహాగణపతి భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చవితి ఉత్సవాల్లో స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. కమిటీసభ్యులు, గౌడసంఘం నాయకులు మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి, దుశాలువాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. పలువురు కమిటీ సభ్యులు, గౌడ సంఘీయులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గణపతి లడ్డూ రూ.83 వేలు...

తెనాలి అర్బన్: చినరావూరు రావి సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవాల్లో స్వామికి నివేదించిన లడ్డూ వేలం పాట ఆదివారం నిర్వహించారు. పెద్ద లడ్డూను రూ.83 వేలుకు భక్తుడు గిరిధర్, చిన్న లడ్డూను రూ.62వేలకు చంద్ర అనే భక్తుడు వేలంలో దక్కించుకున్నారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సోమేశ్వర ఆలయ వీధిలో 9 రోజుల పాటు కుల మతాలకు అతీతంగా గణేష్ పూజలు చేశారు. పరిశా వెంకటేశ్వరరావు, నరసింహారావు, పాపారావు, ప్రవీణ్, చంద్రకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లిపర మండలంలో...

కొల్లిపర, సెప్టెంబరు 15: వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఆదివారం గణేష్ నిమజ్జనోత్సవాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. మండలంలో వల్లభాపురం, మున్నంగి, తూములూరు, కొల్లిపర, చక్రాయపాలెం తదితర గ్రామాల్లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలకు భక్తులు తొమ్మిది రోజుల నుంచి వైభవంగా పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడికి పసుపు, కుంకుమలతో పూజలు చేస్తున్నారు. మండల కేంద్రం కొల్లిపరలో బ్రహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకుని విగ్రహానికి పండితులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై వినాయకుడిని ఏర్పాటుచేసి భారీఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కృష్ణానదిలో శ్రీగణనాథుడిని నిమజ్జనం చేశారు.

● పొన్నూరు టౌన్, చేబ్రోలు: పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో వినాయక చవితి సందర్భంగా ఆయా మండపాల నిర్వాహకులు గణనాథులను ఆదివారం నిమజ్జనాలకు తరలించారు. పొన్నూరు మండలంలోని చింతలపూడి, ములుకుదురు, పట్టణంలోని వీవర్స్ కాలనీ, నిడుబ్రోలు రైలుపేట తదితర ప్రాంతాల్లో ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ప్రతిష్ఠించిన గణనాథులకు ఊరేగింపులు నిర్వహించారు. చేబ్రోలు మండలం శలపాడు గ్రామంలో చౌదరియూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జనోత్సవం ఎంతో ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కొల్లిపరలో గణనాథుడిని ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు బదిలీ

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 15: పట్టణ పురపాలక సంఘంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పనిచేస్తున్న ఆకురాతి రామచంద్రరావు రేపల్లె పురపాలక సంఘానికి బదిలీపై వెళ్లారు. ఆయన గత ఐదు సంవత్సరాలను తెనాలి పురపాలక సంఘంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంటుగా, ఆంధ్రా ప్యారిస్ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పలు సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలను నిర్వహించారు. మున్సిపల్ ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ వారికి అండగా ఉన్నారు. రామచంద్రరావు త్వరలోనే మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి పొందే అవకాశం ఉన్నది.



వరద బాధితులకు నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి, జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా

వరద బాధితులకు సాయం అభినందనీయం

● మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

కొల్లిపర, సెప్టెంబరు 15: వరద బాధితులకు సాయం అభినందనీయమని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బొమ్మువానిపాలెంలో వరద బాధిత కుటుంబాలకు హార్వెస్ట్ ఇండియా అధినేత కత్తెర సురేష్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా అందజేసిన నిత్యావసరాలను మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద బాధితులను ఆదుకోవడం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వరదకు నష్టపోయిన ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం అందించనున్నట్లు తెలిపారు. జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ 40 సంవత్సరాలు నుంచి హార్వెస్ట్ ఇండియా పేదప్రజలకు అండగా ఉంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, టీడీపీ తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, సర్పంచ్ కొల్లి రజనీ, నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, బొల్లు యోగానందచటర్జీ, దాసరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కొల్లిపర, సెప్టెంబరు 15: మండల పరిధిలోని దావులూరు అడ్డరోడ్డు సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంలో మోర్ల రామకృష్ణ పూరిల్లు పూర్తిగా దగ్ధం కావటంతో కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగిలారు. ఆదివారం మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, హార్వెస్ట్ ఇండియా అధినేత కత్తెర సురేష్‌కుమార్ రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకోనున్నట్లు తెలియజేశారు. రామకృష్ణ కుటుంబ సభ్యులకు తమ వంతు సాయంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ రూ.10వేలు, కత్తెర సురేష్‌కుమార్ రూ.4వేలతో పాటు నిత్యావసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భీమవరపు చినకోటిరెడ్డి, వంగా సాంబిరెడ్డి, కంచర్ల అమృతరాజు, నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, సి.నారాయణరెడ్డి, కె.కిశోర్‌రెడ్డి, కొల్లి కోటిరెడ్డి పాల్గొన్నారు.

21న మంద కృష్ణమాదిగ పర్యటన

చేబ్రోలు, సెప్టెంబరు 15: తెనాలిలో ఈ నెల 21న మంద కృష్ణమాదిగ పర్యటించనున్నారని ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత కూచిపూడి సత్యం తెలిపారు. ఈ మేరకు ఆదివారం చేబ్రోలులో ఆదివారం 'హలో మాదిగ, ఛలో తెనాలి' కరపత్రాలను ఆవిష్కరించారు. సత్యం మాట్లాడుతూ తెనాలి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో 21న మధ్యాహ్నం 3 జరిగే సభలో మంద కృష్ణమాదిగ హాజరుకానుండగా, ఆ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మురికిపూడి హృదయరాజు, వేమూరి సుధీర్, చిలకా నాగేశ్వరరావు, డేగల బాబు, కారుమూరి రాజేంద్ర, పులి ప్రభుదాస్ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి తీవ్రగాయాలు

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 15: పట్టణంలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. ఆదివారం స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెంచుపేట మార్కెట్ యార్డు సమీపంలో ఎదురెదురు వాహనాలు ఢీకొని ముగ్గురు త్రీవంగా గాయపడ్డారు. చెంచుపేట కరెంటు ఆఫీసు వద్ద రాంగురూట్లో వెళ్తున్న మరొక బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఒకవ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన నలుగురిని చికిత్స నిమిత్తం జిల్లా వైద్యశాలకు తరలించారు.

వాకర్స్ క్లబ్-2కు నారాయణ సేవలు అభినందనీయం



నారాయణను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 15: వాకర్స్ క్లబ్-2 స్థాపించి పలు సేవలు అందించిన వైఎల్ నారాయణను ఆదివారం సన్మానించారు. క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాప్యంలో ఆయనను సభ్యులు కలిసి ఆయన అందించిన సేవా కార్యక్రమాలను గుర్తుచేశారు. కెప్టెన్ విజయప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్‌ను స్థాపించి సేవలు అందించారని క్లబ్ అధ్యక్షుడు వేజండ్ల ఉమామహేశ్వరరావు చెప్పారు. క్లబ్ ఏర్పాటుకు ఉద్దేశ్యాలను కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మురిహరిరావు, ఆనందరావు, భుజంగరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ మందిరాలకు కేంద్ర నిధుల కేటాయింపుపై హర్షం

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 15: కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ మందిరాలకు అధిక కేంద్ర నిధులు కేటాయించటం శుభపరిమాణం అని ఆయుర్వేద వికాస పరిషత్ అధ్యక్షుడు అనంతాచార్యులు అన్నారు. గంగానమ్మపేటలో ఆదివారం ఆయుర్వేద వికాస పరిషత్ అధ్యక్షుడు అనంతాచార్యులు మాట్లాడుతూ నిధుల కోసం కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి పంచముఖ ఆంజనేయస్వామి పవిత్రోత్సవాలు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 15: షరాఫ్ బజారులోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నెల 16నుంచి 18వరకు నిర్వహించే ఉత్సవాలలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మహాసుదర్శన హోమం, తిరుప్పావై సేవ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

పొన్నూరు చానల్ కట్టల పటిష్టానికి చర్యలు



ఎస్కవేటర్‌తో చేస్తున్న పొన్నూరు చానల్ కట్టల ఎత్తు పెంపు పనులు

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 15: పొన్నూరు మండలంలో పలు గ్రామాలకు తాగు, సాగునీరు అందించే పొన్నూరు చానల్ కాల్వ కట్టల పటిష్టపరిచే పనులు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు ప్రారంభించారు. మండలంలోని వెల్లలూరు బ్రాహ్మణకోడూరు, మునిపల్లె, పచ్చలతాడిపర్రు, దొప్పలపూడి తదితర గ్రామాలకు పొన్నూరు చానెల్ ద్వారా తాగునీరు సరఫరా కావటమే కాకుండా వేలాది ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాల్వ కట్టలు బలహీనం కావటంతో కాల్వలోకి మట్టి కొట్టుకుకొచ్చి నీటి ప్రవాహానికి అవరోధంగా మారింది. చానల్ కట్టలు ఎత్తు పెంచటంతోపాటు కాల్వలోని పూడికతీత గుర్రపు డెక్క తొలగించే పనులను ఇరిగేషన్ శాఖ అధికారులు చేపడుతున్నారు.



అనుమర్లపూడి లో బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

టీడీపీ కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదు

● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పెదకాకాని, సెప్టెంబరు 15: తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఎవరైనా దాడి చేయాలని చూస్తే సహించేది లేదని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యుడు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హెచ్చరించారు. ఇటీవల అనుమర్లపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు చేసిన రాళ్ళ దాడిలో గాయపడ్డ తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు రేఖ సాంబశివరావు, అనగాని శ్రీనివాసరావు, గుంపిన సాంబశివరావు లను ఆదివారం నరేంద్రకుమార్ పరామర్శించారు. వినాయక నిమజ్జన ఊరేగింపు చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా పంచాయతీ వీధి దీపాలు ఆపి రాళ్ళదాడి చేయడం దారుణం అన్నారు. దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ సేవలను గుర్తు పెట్టుకుంటా

● డ్వాక్రా మహిళలతో ఎమ్మెల్యే నరేంద్రకుమార్



ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు విరాళం అందజేస్తున్న డ్వాక్రా మహిళలు

పెదకాకాని, సెప్టెంబరు 15: మీ సేవలను నేను ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటానని డ్వాక్రా మహిళలతో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. అకాల వర్షం వలన ఇబ్బందులు పడిన ప్రజలకు పెదకాకాని గ్రామం మూడవ వాటర్ ట్యాంక్ ఏరియాకు చెందిన చిన్నారులు తన పాకెట్ మనీ నుంచి బొల్లాపల్లి భవ్య 1,000 (9వ తరగతి), చల్లపల్లి హేమ 500 (3వ తరగతి), సాయి తేజ డ్వాక్రా మహిళలు 9,000 చెక్కును విరాళంగా ఆదివారం ఎమ్మెల్యే నరేంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన డ్వాక్రా మహిళల సేవలను కొనియాడారు. అనంతరం పెదకాకాని గ్రామంలో మూడవ వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న అన్న యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్ర పాల్గొన్నారు.

మహాజన సభ సమావేశపు నోటీసు

GR.No-368, ది కొలకలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, కొలకలూరు గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా, సర్వ సభ్య సమావేశము జరుగు తేదీ 25-09-2024 సమయం ఉదయం 11 గం॥లకు సమావేశము జరుగు స్థలము: సంఘ కార్యాలయము నందు. కావున సంఘ సభ్యులందరూ సర్వసభ్య సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరడమైనది.

అజెండా : 1) సంఘము యొక్క 2023-24 వార్షిక లెక్కల నివేదికను ఆమోదం పొందుట గురించి, 2) సంఘము నందు వాయిదా మీరిన అప్పులపై లీగల్ చర్యలు తీసుకొనుట గురించి మరియు 3) పి.ఐ.సి. గారి అనుమతిన ప్రవేశ పెట్టబడు ఇతర అంశములు.

ఇట్లు: అఫిషియల్ పర్సన్-ఇన్-ఛార్జి
ది కొలకలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్.